

# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం | 29 | ఏప్రిల్ | 2023 | పేజీలు : 11


## నేడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

**రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక శాఖా మంత్రి శ్రీనివాస్ గౌడ్ రాక**

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే సండ్ర**



**సత్తుపల్లి, ఏప్రిల్ 28(మనం న్యూస్) :** తెలంగాణ వీరత్వానికి పరాక్రమానికి ప్రతీకైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ శనివారం ఉదయం 10 గంటలకు సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలో రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు, యువజన సర్వీసుల శాఖల మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా జరగనున్నట్లు సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. గంగారం 2లో..



# లక్ష్యం సుస్పష్టం నిర్ణయం ఆలస్యం..

**ఏ పార్టీలో చేరేది చెప్పని పొంగులేటి**
**అనుచరుల్లో ఉత్కంఠ**
**కాంగ్రెస్సా...బిజెపినా...తేలని సస్పెన్స్**

**ఖమ్మం, ఏప్రిల్ 28(మనం బ్యూరో) :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పది స్థానాల్లో బిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసే అభ్యర్థులను అసెంబ్లీ గేట్ తాకనివ్వను...అంటూ ఛాలెంజ్ చేసిన పొంగులేటి లక్ష్యం సుస్పష్టంగా ఉన్నా ఆయన ఏ పార్టీలో చేరతారనేది మాత్రం ఇంకా తేలలేదు. ఆయన నిర్ణయం రోజురోజుకూ ఆలస్యం అవుతుండడంతో అనుచరుల్లో ఉత్కంఠ వీడిపోవడం లేదు. కాంగ్రెస్‌లో చేరతారా లేక బిజెపి వైపు చూస్తారా అనేది తేలకపోవడంతో ఇంకా రాజకీయ పరిశీలకులు ప్రశ్నలు వేసుకుంటూనే ఉన్నారు.

బిఆర్ఎస్‌పై అసంతృప్తి గళం విప్పిన మాజీ ఎంపీ పొంగులేటి తన నిర్ణయాన్ని స్పష్టంగా చెప్పారు. అందుకు ఏం చేయాలనేది ఆయన నిర్ణయించుకున్నా ఇంకా కార్యచరణ కనబడడం లేదు. మొదట్లో బిజెపిలో చేరతారని ప్రచారం జరిగింది. తదనంతర కాలంలో కొన్ని పరిణామాలు జరిగిన నేపథ్యంలో కాంగ్రెస్‌లో చేరతారనే చర్చ సాగింది. ఆత్మీయ సమ్మేళనాలు పేరిట అన్ని నియోజకవర్గాలను పొంగులేటి చుట్టి వచ్చారు. ఇప్పటికీ అనేక మండలాల్లో పర్యటిస్తూనే ఉన్నారు. అయితే ఏ పార్టీలో చేరతారనేది స్పష్టంగా చెప్పడం లేదు. అనుకున్న లక్ష్యం నెరవేరాలంటే ఇప్పటి నుండే కార్యాచరణ ప్రకటించి రంగంలోకి దూకాలన్న రాజకీయ పరిశీలకుల అభిప్రాయాలు పొంగులేటి వరకు చేరుతున్నాయా లేదా అనేది సందేహంగానే ఉంది.

**కాంగ్రెస్‌లో చేరితే లాభం...**

జిల్లాలో గట్టి పునాది ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరితే పొంగులేటికి లాభం చేకూరడమేగాకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు. ప్రతి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మంచి మెజారిటీని ఖమ్మం జిల్లా ఇస్తూ వస్తోంది. 2014, 2019 ఎన్నికల్లో కాంగ్రెస్, దాని మిత్ర పక్షాలు మాత్రమే 9 స్థానాలను గెలుచుకున్నాయి. కేసీఆర్ పార్టీ ఒక్క స్థానానికే పరిమితమైంది. ప్రస్తుత పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బలం పుంజుకున్న బిఆర్ఎస్ ఈ సారీ పది స్థానాలనూ గెలుచుకుంటామని మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ వస్తున్నా...ఆ పార్టీలోని అంతర్గత కుమ్ములాటలు చూస్తుంటే 2లో..

## 2 రోజుల పాటు షర్మిల పర్యటన

**– 30న జిల్లాకు రాక**
**6 మండలాల్లో పర్యటన**
**– పంట నష్ట పోయిన రైతులకు పరామర్శ**



**ఖమ్మం, ఏప్రిల్ 28(మనం బ్యూరో):** వైఎస్సార్టీపీ వ్యవస్థాపక అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెండు రోజుల పాటు జిల్లాలో పర్యటించనున్నారు. 30, మే 1న ఆరు మండలాల్లో పర్యటించ నున్నారు. 30న ఖమ్మం నియోజక వర్గంలోని రఘునాధ పాలెం మండలం ఈర్లపుడి గ్రామంలో ఉదయం 11 గంటలకు.. ఆ తర్వాత 11. 30 గంటలకు కొణిజర్ల మండలం తనికెళ్ళ గ్రామం లో రైతులను పరామర్శిస్తారు. 12.30 గంటలకు బోనకల్ మండలం లక్ష్మి పురం గ్రామంలో పర్యటించిన మధ్యాహ్నం 1.30 కు ఖమ్మం నగరానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 3.30 గంటలకు కామేపల్లి మండలం సాతనిగూడెం లో రైతులను పరామర్శిస్తారు. సాయంత్రం 5 గంటలకు రఘునాథపాలెం మండలం ఈర్లపుడి గ్రామంలో పర్యటించి అక్కడనే రాత్రి బస చేయనున్నారు. మే 1న ఉదయం 9 గంటలకు బయలుదేరి 10 గంటలకు పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలంలోని సాయి గణేష్ నగరంలోని తన క్యాంపు కార్యాలయంలో మే డే వేడుకల్లో పాల్గొననున్నారు. 11 గంటలకు కూసుమంచి మండలం పాలేరు ఐకేపి ధాన్యం కొనుగోలు సెంటర్ సందర్శించనున్నారు. మధ్యాహ్నం 12.30 గంటలకు భోజనం అనంతరం హైదరాబాద్ వెళ్లనున్నారు.

## చట్టసభల్లో అడుగిడడమే లక్ష్యంగా కార్యాచరణ

**– దేశవిచ్ఛిన్నకర శక్తిగా బీజేపీ – ప్రజా సమస్యలను విస్మరిస్తే ఆందోళన తప్పదు – త్వరలో కొత్తగూడెంలో భారీ బహిరంగసభ – సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని..**3లో

## అత్యాధునిక హంగులతో మినీ స్టేడియం

**రూ. 3 కోట్ల 40 లక్షలతో నిర్మాణం**
**నేడు మంత్రిచే ప్రారంభం..** 7లో

## తక్షణం అంటే ఎన్ని నెలలు ముఖ్యమంత్రి గారు...!

**– రోజులు గడుస్తున్నా రైతులకు అందని నష్టపరిహారం**
**– కల్లాల్లో ఉన్న ప్రతిగింజను కొనాల్సిందే**
**– మాజీ ఎంపీ పొంగులేటి..**8లో

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని కలిసిన జిల్లా ప్రోహిబిషన్ ఎక్సైజ్ అధికారులు



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 28 (మనం ప్రతినిధి) :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రొభిషన్ అండ్ ఎక్సైజ్ సూపరింటెండేంట్ ఎస్ జానయ్య మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. కొత్తగూడెం సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎస్. కే. రహమాన్ అలీ నేతృత్వంలో కొత్తగూడెం డివిజన్ ఇన్స్పెక్టర్లు జె వసంత్ కుమార్, ఆర్ వెంకటేశ్వర్లు, ఎల్.రాజు , కే అబ్బయ్య ,రమాకాంత్, సబ్ ఇన్స్పెక్టర్లు ప్రవీణ్, తిరుపతి, సుమన్, గణేష్, విజయలక్ష్మి, రాజేందర్ లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ ను కలిసి ఆయనకు అభినందనలు తెలియజేశారు.

# అంగరంగ వైభవంగా ప్రారంభమైన శ్రీ వీరన్న స్వామి జాతర

## – తొలి పూజలు నిర్వహించిన రావెళ్ల వంశస్థుడు కృష్ణారావు

**నేలకొండపల్లి, ఏప్రిల్ 28 (మనం న్యూస్) :** నేలకొండపల్లి మండలంలోని మూటాపురం గ్రామంలో శుక్రవారం శ్రీ వీరన్న స్వామి జాతర అంగరంగ వైభవంగా జరిగింది. రెండేళ్లకోసారి జరిగే ఈ జాతర మూడు రోజుల పాటు జరుగుతుంది. తొలి రోజు గ్రామంలో స్వామి వారి ఊరేగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా రావెళ్ల వంశస్థుడైన రావెళ్ల కృష్ణారావు దంపతులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరను పురస్కరించుకుని మూటాపురం సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. బంధువులు, భక్తుల రాకతో గ్రామం సందడిగా మారింది.

**భక్తుల సందడి :**

అత్యంత మహిమాన్వితుడు, శక్తివంతుడు కోరిన కోర్కెలు తీర్చే



శ్రీ వీరన్న స్వామి జాతరకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో హాజరై వీరన్న స్వామిని దర్శించుకున్నారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నేలకొండపల్లి ఎస్సై జి స్రవంతి ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతరలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భక్తులు సహకరించాలని కోరారు.

# ప్రాచీన కళలను ఆదరించాలి

## త్యాగరాజ జయంతోత్సవాల్లో విజేత

**ఖమ్మం ఏప్రిల్ 28(మనం బ్యూరో) :** ప్రజాస్వామ్యంలో విలువలకు ప్రాధాన్యతనిస్తూనే ప్రధానంగా కళాకారుల తమ వృత్తిని కళల పట్ల వారు చూపుతున్న ఆదరణకు గుర్తింపునిచ్చి ప్రాచీన కలలను ఆదరించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని ఖమ్మం మహిళా ప్రాంగణాధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిని వేల్పుల విజేత తెలిపారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని గుట్టాల బజార్ లో గల కన్యకా పరమేశ్వరి ఆలయంలో నటరాజ నృత్య నికేతన్ వ్యవస్థాపకులు ఎస్. మాధవరావు ఆధ్వర్యంలో త్యాగరాజ 346వ జయంతోత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. తొలుత ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి మాట్లాడుతూ భరతనాట్యం. కూచిపూడి తదితర ప్రాచీన కళలకు ఊతమిచ్చి ఆదరించాలన్నారు. త్యాగరాజ ఆశయ సాధన కోసం నేటితరం యువతీ యువకులు కళలను ఆదరించి కళాకారులకు ఉపాధినివ్వాలన్నారు. అనంతరం వివిధ రంగాలలో ప్రతిభ



చూపిన కళాకారులైన చిన్నారులకు బహుమతులు, మెమొంట్లను అందజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ వై. మాధవరావు, అంబేద్కర్ గురుకుల కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ వల్లి, ఆయుర్వేద వైద్యురాలు అనసూర్య, నటరాజ నృత్యనికేతన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎస్. మాధవరావు తదితరులు పాల్గొన్నారు

# జూనియర్ పంచాయతీ కార్యదర్శుల డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలి

**నేలకొండపల్లి, ఏప్రిల్ 28 (మనం న్యూస్) :** నేలకొండపల్లి ఎంపీడీవో కార్యాలయం ముందు జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమను రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలని ఆందోళనకు,సంఘీబావం తెలుపుతూ ఈ నాలుగు సంవత్సరాల ప్రొబేషన్ కాలాన్ని సర్వీసుగా గుర్తించాలని ,ఔట్సోర్సింగ్ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా ప్రమోట్ చేస్తూ వారిని రెగ్యులర్ చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీ కార్యదర్శుల కేడర్స్ ష్టెన్త్ నిర్ధారించి ప్రకటించాలని ,మరణించిన పంచాయితీ కార్యదర్శుల కుటుంబాలలో కారుణ్య నియామకాలు చేపట్టాలని ,అర్హులైన పంచాయితీ కార్యదర్శులకు ప్రమోషన్ కల్పించాలని, 317 జీవో వల్ల నష్టపోయిన పంచాయితీ కార్మికులకు కార్యదర్శులకు న్యాయం చేయాలని, వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కమిటీ సభ్యులు దుగ్గి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సంఘీభావంగా, వారి ఆందోళనలో పాలుపంచుకుంటామని తెలియజేశారు.



# లక్ష్యం సుస్పష్టం... నిర్ణయం ఆలస్యం

(మొదటి పేజీ తరువాయి)

కష్టసాధ్యమేనని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పుడు పొంగులేటిపై సస్పెన్షన్ వేయడం, పది స్థానాల్లోనూ బిఆర్ఎస్ అభ్యర్థులను ఓడిస్తానని ఛాలెంజ్ చేయడం చూస్తుంటే...కాంగ్రెస్ పార్టీలో చేరితేనే అనుకున్న లక్ష్యాన్ని పొంగులేటి చేరవచ్చనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. బిజెపిలో చేరితే ప్రజా పునాది బలంగా లేని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి ప్రయాస పడాల్సిన పరిస్థితులు ఉంటాయని అంటున్నారు. మరి పొంగులేటి ఏ వైపు మొగ్గుచూపుతాడనేది సందేహంగానే ఉంది.

**నిర్ణయం ఆలస్యమైతే...**

పొంగులేటి నిర్ణయం ఆలస్యమైతే...బిఆర్ఎస్ పుంజుకునే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇప్పటికే సమ్మేళనాలు నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రాబోయే రోజుల్లో ఇంకా ప్రజలకు చేరువ అయ్యేందుకు కార్యాచరణ రూపొందిస్తుంది. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలనే నినాదంతో ప్రచారాన్ని ముమ్మరం చేసేందుకు ఇటీవలనే కేసిఆర్ దిశ నిర్దేశం చేశారు. ఈ క్రమంలో ప్రజల్లోకి వెళ్లేందుకు ఆ పార్టీ వ్యూహరచన చేస్తోంది. ఉమ్మడి జిల్లాలో ఆ పార్టీని ఓడిస్తానని శపథం చేసిన పొంగులేటి ఇంకా ఏ పార్టీలో చేరతారనేది ప్రకటించలేదు. ఆయన నిర్ణయం రోజురోజుకూ ఆలస్యమవుతోంది. కర్నాటక ఎన్నికల తర్వాత స్పష్టత వచ్చే అవకాశాలు ఉన్నాయనేది తెలుస్తోంది. ఇంకా ఆలస్యం చేస్తే పొంగులేటి వైపు చూసే వారి సంఖ్య తగ్గిపోయే ప్రమాదముందని ఆయన అనుచరుల్లో ఆందోళన మొదలైనట్లు తెలుస్తోంది. మరి కార్యకర్తల అభీష్టం మేరకు పొంగులేటి నడుచుకుంటారా లేదా అనేది వేచి చూడాల్సిందే.

# నేడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ

(మొదటి పేజీ తరువాయి)

గ్రామంలో విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను శుక్రవారం ఎంఎల్ఏ పరిశీలించారు. ఉదయం 9 గంటలకు కల్లూరు చేరుకునే మంత్రి అక్కడ గ్రీన్ ఫీల్ మినీ ఇండోర్ స్టేడియం ను ప్రారంభిస్తారు. అనంతరం 10 గంటలకు గంగారం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణలో పాల్గొంటారు. అనంతరం వేంసూరు మండలం వెంకటాపురంలో జరగనున్న బి.ఆర్.యస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనాలలో మంత్రి పాల్గొంటారని సండ్ర తెలిపారు. ఈ సమ్మేళనానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర రవాణా శాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ పార్లమెంటరీ పక్ష నేత ఎంపీ నామా నాగేశ్వరరావు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, రాజ్యసభ సభ్యులు బండి పార్థసారథి రెడ్డి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, డీసీసీబీ చైర్మన్ కూరకుల నాగభూషణం తదితరులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎల్ఏ కోరారు.




# ప్రభుత్వంపై నిరసనగా బిక్షటన చేసిన గ్రామదీపికలు

**అన్నపురెడ్డిపల్లి ఏప్రిల్ 28 (మనంన్యూస్) :** మండలంలోని గ్రామ సంఘాల్లో సహాయకులుగా పనిచేస్తున్న వారికి గుర్తింపు లేకుండా పోయిందని, ఐకెపి లో పనిచేస్తున్న గ్రామ దీపికలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రామ దీపికలు సమ్మె చేపటి 12 వ రోజున మండల కేంద్రము లో ప్రభుత్వ కార్యాలయాలు , దుకాణాలు, కూరగాయ షాపులు, ఇతర షాపులకు వెళ్లి బిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సమ్మెకు సిపిఎం మండల కార్యదర్శి జంగిలి వెంకటరత్నం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత 20 సంవత్సరాల నుండి చాలీ చాలని జీతాలతో పనిచేస్తు, గ్రామ సంఘాలకు , సర్ఫ్ కు , బ్యాంకులకు మధ్య వారధిగా నిలిచి సహాయుకులుగా పనిచేస్తున్నటువంటి గ్రామదీపికలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస గౌరవ వేతనం 26 వేల రూపాయలు ఇచ్చి ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించి , వ్యక్తిగత భీమా 10 లక్షలు, ఆరోగ్య బీమా లాంటి సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ దీపికలు జున్ను సత్యానారాయణ, కమల కుమారి, శ్రీను ,సురేష్, ఆలింబి, నాగేశ్వరరావు, కృష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు.

# చట్టసభల్లో అడుగిడడమే లక్ష్యంగా కార్యాచరణ

## – దేశవిచ్ఛిన్నకర శక్తిగా బీజేపీ – ప్రజా సమస్యలను విస్మరిస్తే ఆందోళన తప్పదు
## – త్వరలో కొత్తగూడెంలో భారీ బహిరంగసభ – సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని




**ఖమ్మం, ఏప్రిల్ 28 (మనం బ్యూరో) :** భారత కమ్యూనిస్టు పార్టీ విస్తరణ బలోపేతంతో పాటు రానున్నఎన్నికల్లో చట్టసభల్లో కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు అడుగుపెట్టడమే లక్ష్యంగా కార్యాచరణ చేపట్టాలని సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపు నిచ్చారు. స్థానిక ఉన్నశాఖలను బలోపేతం చేస్తూ నూతన ప్రాంతాలలో పార్టీ ఏర్పాటుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించాలని ఆయన కోరారు. సి.పి.ఐ ఉమ్మడి ఖమ్మం జిల్లా కార్యవర్గస్థాయి సమావేశం శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగంది. రాష్ట్ర వ్యాపితంగా బలమైన నియోజకవర్గాలు ఉన్న జిల్లాలో ఉమ్మడి ఖమ్మం ఒకటని పొత్తులు అవగాహన ఉన్నా లేకున్నా కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థులను గెలిపించుకునేందుకు కృషి జరగాలన్నారు. కమ్యూనిస్టుపార్టీకి బలమైన పునాదులు ఉమ్మడి జిల్లాలో ఉన్నాయని గెలుపుఓటములను శాసించగలిగే శక్తి సి.పి.ఐకి ఉందన్నారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పిలుపు నిచ్చారు. మహ్మద్‌మౌలానా అధ్యక్షతన జరిగిన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ పాలకుల విధానాలు సమాజపరిణామ క్రమంలో వస్తున్న మార్పులు కమ్యూనిస్టుల అవసరాన్ని మరింత పెంచాయన్నారు. ప్రజలను విస్మరించి పాలకులు పాలన సాగిస్తున్న క్రమంలో ప్రజల పక్షాన పోరాడేందుకు కమ్యూనిస్టులు కావాలని ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ప్రజల అభిమతానికి అనుగుణంగా పార్టీని విస్తరించాలని కూనంనేని తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారానికి పోరాడేందుకు ప్రత్యేక కార్యక్రమాన్ని రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు. ఇదే సమయంలో సైద్ధాంతిక రాజకీయ అవగాహన ముఖ్యమని సాధారణ సభ్యులు మొదలు ఉన్నత స్థాయి వరకు రాజకీయ సైద్ధాంతిక శిక్షణా తరగతులు నిర్వహించాలని సాంబశివరావు కోరారు. ఈనెల 14 నుండి ఉమ్మడి జిల్లాలో జరిగిన ప్రజా పోరు యాత్ర పై కూనంనేని స్పందిస్తూ ఉమ్మడి జిల్లాలో యాత్ర ఉద్దేశం నెరవేరిందని పార్టీ సందేశాన్ని తీసుక పోవడంలో కృతకృత్యులైనట్లు అభిప్రాయపడ్డారు. బీజేపీ ప్రమాదాన్ని ప్రజలకు తెలియజెప్పడం ఎంతముఖ్యమో కమ్యూనిస్టు భావజాలం వైపు యువతను ఆకర్షించడం కూడా అంతే ముఖ్యమన్నారు. బీజేపీ దేశంలో ఒక ప్రధాన విచ్ఛిన్నకర శక్తిగా మారిందని సాంబశివరావు తెలిపారు. కులాలు, మతాల మధ్య విభజన రేఖ తీసుకొచ్చి మెజార్టీ,మైనార్టీ ప్రాతిపదికలో లబ్ధి పొందాలని చూస్తుందన్నారు. 75 ఏళ్ళ స్వాతంత్ర్య భారతం ఎప్పుడూ లేని విధంగా ప్రజాస్వామ్యానికి మూలస్తంభాలు చెప్పుకునే వాటన్నింటిని తమ గుప్పెట్లో ఉంచుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. గుజరాత్‌లో న్యాయ స్థానాల నుంచి వస్తున్న తీర్పులు పలు అనుమాలకు తావిస్తుందని కరుడుకట్టిన నేరస్తులను వదిలేవేయడం వెనుక ప్రేరేపిత తీర్పులున్నాయన్న భావన ప్రజల్లో కలుగుతుందన్నారు. మతం, కులం పేరుతో రాజకీయాలు చేయడం అవసరమైతే ఘర్షణలు సృష్టించడం బీజేనీ ఎజెండాగా మారిందని ఆయన తెలిపారు. రాహుల్ గాంధీ విషయంలో బీజేపీ కక్ష్యపూరిత వైకరి అవలంభిస్తున్నదని కూనంనేని తెలిపారు. కర్నాటకలో ముస్లింల రీజర్వేషన్ల రద్దుకు సంబంధించి కోర్టు వ్యతిరేక తీర్పునిచ్చినా అమిత్‌షా తెలంగాణకు వచ్చి ముస్లీం రిజర్వేషన్లను రద్దుచేస్తామనడం న్యాయ స్థానాలను ధికరించనట్లే అవుతుందని సాంబశివరావు తెలిపారు. రాష్ట్రంలో ప్రధాన సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్య దోరణి కనబడుతుందన్నారు. పోడు భూములకు సంబంధించి సత్వరం పట్టాలివ్వాలని రుణమాఫీని పూర్తిస్తాయిలో అమలు చేయాలని గ్రామ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని తదితర సమస్యల సత్వర పరిష్కారానికి ఆందోళన కార్యక్రమం చేపట్టనున్నట్లు కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కార్యవర్గసభ్యులు పోటు ప్రసాద్, ఎస్.కె.సాబీర్‌పాషా, బొల్లోజ్ అయోధ్య, రావులపల్లి రామ్‌ప్రసాద్, దండి సురేష్‌లు పాల్గొన్నారు.

# నేరాల అదుపులో సీసీ కెమెరాలు పాత్ర అమోఘం

## – వైరా సీఐ సురేష్ : లక్ష్మీపురంలో సీసీ కెమెరాలు, కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం



**తల్లాడ, ఏప్రిల్ 28 (మనం న్యూస్):** నేరాలను అదుపుచేయడంలో సీసీ కెమెరాలు పాత్ర అమోఘమైందని వైరా సీఐ టి సురేష్ అన్నారు. తల్లాడ మండలం లక్ష్మీపురం గ్రామంలో శుక్రవారం గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను, కంటి వెలుగు కార్యక్రమాన్ని సిఐ ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీపురం సర్పంచ్ ఓబుల సీతారామరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎంతో క్లిష్టమైన మిస్టరీగా మారిన కేసులను సైతం సీసీ కెమెరాలు ద్వారా ఆధారాలను రాబట్టి సునాయాసంగా చేదించినట్లు తెలిపారు. గ్రామాల్లో రాత్రిపూట నిఘా నేస్తాలుగా సీసీ కెమెరాలు నిలుస్తున్నాయని పేర్కొన్నారు. మానవులు చేయలేని పని కూడా సీసీ కెమెరాలు చేస్తూ పోలీస్ శాఖకు ఎంతో తోడ్పాటు అందిస్తున్నాయని ఆయన వివరించారు. రోడ్డు ప్రమాదాలు దొంగతనాలు ఇతర ఏ సంఘటనలోనైనా సీసీ కెమెరాలు ద్వారా ఆధారాలు లభిస్తున్నాయని తెలిపారు జిల్లాలోని పలుచోట్ల జరిగిన నేరాల్లో కేసులు సేదించడంలో సీసీ కెమెరాలు ఉపయోగపడ్డాయని వివరించారు. రాష్ట్రీయ రహదారిలో రోడ్డు ప్రమాదాలు జరిగిన సంఘటనలు, వాహనాలు దొరక్కుండా వెళ్ళినప్పుడు సీసీ కెమెరాలు ఆధారంగా కేసులను చేదిస్తున్నట్లు తెలిపారు. ఈ సభలో తల్లాడ ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు మాట్లాడుతూ కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలిచిందని, పేద ప్రజలకు వరంగా మారిందని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి వేలాది రూపాయలు తెచ్చించాల్సిన పని లేకుండా గ్రామాల్లో అందుబాటులోనే కంటి పరీక్షలు నిర్వహించడం అభినందనీయమన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసిన లక్ష్మీపురం సర్పంచ్ ఓబుల సీతారామరెడ్డిని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీంద్రారెడ్డి, వైద్యాధికారి రత్న మనోహర్, తల్లాడ సొసైటీ అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి, రైతుబంధు మండల కన్వీనర్ దుగ్గిదేవర వెంకటలాల్, వైరా మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, తల్లాడ గ్రామపంచాయతీ వీడీసీ చైర్మన్ దగ్గుల శ్రీనివాసరెడ్డి, తల్లాడ ఎస్ఐ సురేష్, ఏఎస్ఐ సాంబశివరావు, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గరిడేపల్లి వెంకటేశ్వర్లు, ధూపాటి నరేష్ రాజు, ఉప సర్పంచ్ శీలం ముత్తారెడ్డి,శీలం శ్రీనివాస్ రెడ్డి, ఈలప్రోలు నాగార్జున, బొగ్గుల కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 30న 45 జీవోపై రౌండ్ టేబుల్ సమావేశం



**భద్రాచలం, ఏప్రిల్ 28 (మనం న్యూస్) :** 1996 పార్లమెంటు చట్టం ను గౌరవిస్తూ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్ ప్రాంతాలలో స్వయం పాలనను సమర్థిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గ్రామసభల చట్టం జీవో నెంబర్ 45 అమలు కోసం ది 30 ఆదివారం నాడు ఉదయం 11 గంటలకు శ్రీ సమ్మక్క సారక్క ఫంక్షన్ హాల్ నందు సమావేశ ఏర్పాట్లు చేసినట్లు గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ తెలిపారు. ఈ సమావేశానికి ఆదివాసి ,ఉద్యమ ప్రతినిధులు, మేధావులు, ఉద్యోగస్తులు, విద్యార్థులు, అభిమానులు హాజరు కావాలని కోరారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఆత్మ కమిటీ ఛైర్మన్



**ఎర్రుపాలెం, ఏప్రిల్ 28 (మనం న్యూస్):** యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ములుగుమూడు సొసైటీ పరిధిలో గల ఇనగాలి గ్రామంలో ఆత్మ కమిటీ చైర్మన్ గుర్రం రామారావు , మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ , మండల ఎంపీపీ దేవరకొండ శిరీష , స్థానిక సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి మదన్ మోహన్ రెడ్డి రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ వేమిరెడ్డి బాల రాఘవ రెడ్డి , స్థానిక ఎంపీటీసీ పొట్ట పింజర నరసింహారావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ శ్రీ రంగిశెట్టి కోటేశ్వరరావు , మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చిత్తారు నాగేశ్వరావు , ఎర్రుపాలెం టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పంబి సాంబశివరావు , కార్యదర్శి యన్నం శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ మాజీ డైరెక్టర్ పొట్ట పింజర చిట్టిబాబు , ఎర్రుపాలెం సర్పంచ్ మొగిలి అప్పారావు , రేమిడిచర్ల సర్పంచ్ చెన్నంరాజు పురుషోత్తం రాజు, శఖునవీడు సర్పంచ్ ఎర్రమల భాస్కర్ రెడ్డి , పెద్ద గోపవరం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు , మహిళ మండలి మండల అధ్యక్షురాలు పులి శిరీష , మండల కమిటీ సభ్యులు దేవరకొండ రవికుమార్ , సఖునవీడు మాజీ సర్పంచ్ విద్యార్థి మండల ఉపాధ్యక్షులు శ్రీ కామిశెట్టి పవన్ కుమార్ , ఎర్రుపాలెం టౌన్ కార్యదర్శి షేక్ హుస్సేన్ , ఎర్రమల పుల్లారెడ్డి , కర్నాటి పుల్లారెడ్డి కర్నాటి శ్రీనివాస్ రెడ్డి , పొట్ట పింజర వెంగళరావు , బీసీ నాయకులు కత్తి రవి , ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఇనపనూరి భాస్కర్ , షేక్ ఇబ్రహీం , తోట పుల్లారావు గారు పొట్ట పింజర పాపయ్య , పొట్ట పింజర వెంకటనారాయణ , రైతులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి : జెపిఎస్ మండల శాఖ




**ఏన్కూరు, ఏప్రిల్ 28 (మనం న్యూస్):** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక మండల కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మూడు సంవత్సరాల ప్రొహిబిషన్ పిరియడ్ తో నియామకం జరిగిందని తెలిపారు. సీఎం కేసీఆర్ జీవో నెం.26తో మరో ఏడాది పొడిగించారని, దీంతో ఏప్రిల్ 11న ఆ గడువు ముగిసిన తమని రెగ్యులర్ చేయకుండా ప్రభుత్వం అలసత్వం వహిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశానికి పట్టు కొమ్మలయిన గ్రామాలను అభివృద్ధి బాటలో ముందుండి నడిపిస్తూ దేశంలో 26 అవార్డులకు గాను 13 అవార్డులు రావడంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు కీలక పాత్ర పోషించారన్నారు. అటువంటి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ఆవేదనను ప్రభుత్వం చిన్న చూపు చూడకుండా వెంటనే రెగ్యులర్ చేయాలని కోరారు. జేపీఎస్ లకు సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేయాలని, మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబంలో ఒకరిని కారుణ్య నియామకం చేపట్టి, ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, మహిళా కార్యదర్శుల ప్రసూతి సెలవులను 120 రోజుల నుండి 180కు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు సాయికుమార్, ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి నాగరాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రసాద్, మహిళా కార్యదర్శి రాజేశ్వరి, కుషా, శివ, బాలాజీ, నరేష్, విజయ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం పక్కన ముత్యాలమ్మ గుడి నిర్మాణం నిలిపి వేయాలి



**మణుగూరు, ఏప్రిల్ 28 (మనం న్యూస్) :** మణుగూరు మండల కేంద్రం సమితి సింగారం పంచాయతీ కార్యాలయం ముందు ఉన్నటువంటి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పక్కన ముత్యా లమ్మ గుడి నిర్మాణం చేపడు తున్నారు. ముత్యాలమ్మ గుడి నిర్మాణాన్ని నిలిపివేయించాలని. మణుగూరు మండల ఎంపీడీవో కి మరియు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై పురుషోత్తం ని కలిసి వినతి పత్రం మణుగూరు మండల మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్. మహాజన సోషలిస్ట్ పార్టీ ఎమ్మెస్ పి. రజక సంఘం. పద్మశాలి సంఘం. శాలివాహన సంఘాల నాయకత్వంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం పక్కన నిర్మాణం చేపడుతున్నటువంటి పనులను నిలిపి వేయించాలని ప్రభుత్వ అధికారులను కోరారు లేనియెడల దశలవారీగా ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ పినపాక నియోజకవర్గ కోఆర్డినేటర్ బోయిళ్ళ వెంకటేశ్వర్లు మాదిగ. కొమ్ము హుస్సేన్ మాదిగ.కొంకటి రాజలింగం మాదిగ.ఉసికల కొండయ్య మాదిగ.అర్రా కనకయ్య మాదిగ.మాట్ల బాబురావు మాదిగ.కొంపటి గురవయ్య మాదిగ. బోయిళ్ళ నరసింహారావు మాదిగ. మరియు బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగే వరకు బీసీలు మరో పోరాటం

## – బీజేపీ జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ

**మణుగూరు, ఏప్రిల్ 28 (మనం న్యూస్) :** భద్రాద్రి కొత్తగూడెం పినపాక నియోజకవర్గ బిజెపి ఓబిసి మోర్చా సమావేశం స్నేహ గార్డెన్ మణుగూరు నందు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు కోనేరు సత్యనారాయణ, ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు ఆకుల నాగేశ్వరరావు గౌడ్ పాల్గొన్నానీ. మాట్లాడుతూ ఈరోజు తెలంగాణలో బీసీ ఓట్లతో గద్దెనెక్కిన కేసీఆర్ ఏ ఒక్క వర్గానికి న్యాయం చేయకపోగా బీసీ కులవృత్తులు కార్పొరేషన్ కు నిధులు లేక బీసీ విద్యార్థులకు ఫీజు రీఎంబర్స్మెంట్ ఇవ్వకపోగా, తెలంగాణ వస్తే బడుగు బలహీన వర్గాల స్థితిగతులు మారిపోతాయని నమ్మిన వర్గాలను ఈరోజు కేసీఆర్ మోసం చేసినారు. మెజార్టీ వర్గాలైన బీసీలను చిన్నచూపు చూస్తూ వారి సమస్యలు పరిష్కరించకుండా రెండుసార్లు గద్దెనెక్కి బర్రె, గొర్రెలు ఇస్తామని చెప్పి ఓట్లు వేయించుకొని, ఈనాడు బీసీలను మోసం చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం గద్దె దిగే వరకు బీసీలు మరో పోరాటం చేయాల్సిన అవసరం ఉందని బిజెపి పార్టీ బీసీనీ రాష్ట్ర అధ్యక్షుడు నుండి దేశ ప్రధాని నరేంద్ర మోడీ వరకు బీసీలను గుర్తించి నా ఏకైక పార్టీ బిజెపి అని దిమా వ్యక్తం చేశారు. రాబోయేది తెలంగాణలో బీసీలతో బిజెపి ప్రభుత్వం రాబోతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమనికి అధ్యక్ష వహించిన ఓబిసి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మెరుగు రవీంద్రనాథ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న పినపాక నియోజక వర్గ ఇంఛార్జి



పున్నా బిక్షపతి, ఓ బి సి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గంధం నాగేంద్రప్రసాద్, ముస్కు శ్రీనివాస్ రెడ్డి, పినపాక నియోజక వర్గ ప్రభారి జాడి వీరేంద్రవరప్రసాద్ ,ఓబిసి జిల్లా కార్యదర్శి మీసాల దుర్గారావు, జిల్లా అధికార ప్రతినిధి బాల నరసింహులు, బి ఎం ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశ్వర్లు, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి ఈసాల వెంకటేశ్వర్లు, దంతలూరి రామచంద్ర రాజు, నాగబాబు, శివ ప్రసాద్, తాటిపాముల ఐలయ్య, వై వెంకటేశ్వరరావు, బసవ సరస్వతి, బిజేపి పట్టణ అధ్యక్షులు లింగంపల్లి రమేష్, బిజేపి మండల అధ్యక్షులు కుంజా రామకృష్ణ, వెలిశెట్టి రామారావు, ముత్యాల వెంకటేశ్వరరావు, దేవరపల్లి వెంకటేశ్వర్లు. మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్రోజు నాగమణి. మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు సిరి వేరు రేణుక. తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పారిశుధ్యం

## – సమస్యలకు నిలయంగా మారిన గ్రామాలు
## – ఫిర్యాదు చేసినా పట్టించుకునే నాధుడే లేడు

**ముదిగొండ, ఏప్రిల్ 28 (మనం న్యూస్) :** మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది పల్లె ప్రకృతి కార్యక్రమం కూడా అటకెక్కింది ఇటీవల గురించి వర్షపాతం వర్షం వల్ల గ్రామంలోని సైడ్ రైలు చెత్తాచెదారంతో ఎందుకు పోయాయి వాటిని తొలగించ పోవడంతో దుర్వాసన వస్తున్నది మండల పరిధిలో గోకినపల్లి ముదిగొండ వెంకటాపురం వల్లభి ఎడవల్లి గ్రామాల్లో విపరీతంగా మురుగునీటితో నిండి ఉన్నాయి ప్రభుత్వం పల్లె ప్రగతికి నిధులు మంజూరు చేసిన వాటిని ఉపయోగించకుండా దుర్వినియోగం పరుస్తున్నారు ప్రధాన రోడ్డు సెంటర్ పై చెత్తాచెదారం అక్కడే ఉంటుంది రోడ్లపై గేదెలు కట్టేసి సిసి రోడ్లు దెబ్బతింటున్నాయి స్థానికంగా ఫిర్యాదు చేసిన పట్టించు కునే నాధుడు లేదని ప్రజలు వాపో తున్నారు చిన్నచిన్న వాటికి కూడా రాజకీయ నాయకులు అధికారులకు తలనొప్పిగా మారారని ఒక అధికారి వాపోయారు చెత్తాచెదారం పేరుకుపోవడంతో డెంగు బారిన డెంగు జ్వరం బారిన పడిన ప్రైవేట్ హాస్పిటల్ లో డబ్బులు గోల చేసుకుంటున్నారు ఫిర్యాదులు అనేకమార్లు చేసిన అధికారులకు ఫిర్యాదుచేసిన పట్టించుకున్న మేము ఏమీ చేయలేము అంటున్నారు అంటున్నారు ఇప్పటికైనా ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# పేదలు, బడుగు బలహీన వర్గాలకండగా టీడీపీ

## – టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసిరెడ్డి రామనాథం

**మధిర, ఏప్రిల్ 28 (మనం న్యూస్):** మధిర నియోజకవర్గం,మధిర మండలం మాటూరుపేట,మాటూరు గ్రామాలలో జరిగిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా వాసిరెడ్డి.రామనాథం,రాష్ట్ర నాయకుడు చేకూరి.శేఖర్ బాబు,మధిర మండల కో ఆర్డినేటర్ మార్నీడి పుల్లారావు మాట్లాడుతూ అధికారంలో లేకున్నా గత 19 సంవత్సరాలుగా టిడిపి ప్రతిపక్షంగా తెలంగాణలో ప్రజా పక్షం వహిస్తూ వస్తున్నదని,అధికారంలో వున్న కాలంలో కూడా పేద వర్గాల సంక్షేమం రాష్ట్ర సర్వతోముఖాబివృద్ధికి పాటుపడిన చరిత్ర తెలుగుదేశం పార్టీదని పేర్కొన్నారు.సామాజిక తెలంగాణ తెలుగుదేశం తోనే సాధ్యమని రాష్ట్ర అధ్యక్షుడు కాసానిజ్ఞానేశ్వర్ నాయకత్వంలో పునరైభవ దిశగా ముందుకు సాగుతున్న టిడిపి ని అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని నాయకులు కోరారు.మాదాలనర్సింహరావు,పుట్టాభాస్కర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గంద్ర నర్సింహరావు, కరణం.రాంబాబు,





కనుమాల.వెంకయ్య, నకులూరి.కృష్ణ, నెల్లూరి.సురేష్, బొమ్మెన అశోక్ ,షేక్ బాజీ, మాటూరుపేట, మాటూరు గ్రామాల ముఖ్య కార్యకర్తలు పాల్గొని సభ్యత్వ నమోదులో భాగంగా పలువురు పార్టీ సభ్యత్వం స్వీకరించారు.

# మున్సిపల్ ఛైర్మన్ కాపు సీతాలక్ష్మి, కృష్ణ దంపతులను సన్మానించిన ముస్లింలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 28 (మనం ప్రతినిధి) :** కొత్తగూడెం మున్సిపల్ పరిధిలోని రామవరం 14 నెంబర్ వద్ద గల మదీనా మసీదు లో ఈద్ మీలాబ్ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కాపు లక్ష్మి మాట్లాడుతూ, రంజాన్ పండుగ సందర్భంగా కొత్తగూడెం లోని రెండు ఈద్గా లను మున్సిపాలిటీ డబ్బులు వెచ్చించి శుభ్రం చేయించడం, మజ్జిగ ప్యాకెట్లు పంచడం జరిగిందని, ఈ ఆనవాయితీ ఎప్పటికే ఇలాగే కొనసాగాలని కోరుకుంటు న్నానని



ముస్లిం సోదరులకు ఎటువంటి సమస్య వచ్చినా పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ముస్లిం పెద్దలు శాలువాతో కాపుసీతాలక్ష్మి కాపుకృష్ణ లను అతిథిలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ 11 మెయిన్ కమిటీ సభ్యులు కాపుకృష్ణ, 8 వార్డు కౌన్సిలర్ జమలయ్య, 2 ఇంక్లైన్ సర్పంచ్ నగేష్, ఉప సర్పంచ్ రమేష్, మసీద్ సదర్ హుస్సేన్ భాయ్, పాషా భాయ్ అంకుస్ , సెమ్మి, మౌలానా తదితరులు పాల్గొన్నారు.

# అనాధ బాలికలకు పాలిటెక్నిక్ కళాశాలలో ఉచిత అడ్మిషన్లు

## – మైనార్టీ జిల్లా అధ్యక్షులు యాకూబ్ పాషా

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 28 (మనం ప్రతినిధి) :** తల్లి తండ్రులను కోల్పోయిన అనాధ బాలికల కోసం హైదరాబాద్ లోని దుర్గాభాయి దేశ్ ముఖ్ ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల యందు ఎటువంటి ప్రవేశ పరీక్ష లేకుండా ఈ విద్యా సంవత్సరానికి గాను ఉచిత అడ్మిషన్లు కోసం దరఖాస్తు చేసుకోవాలని మైనార్టీ జిల్లా అధ్యక్షులు యండి. యాకూబ్ పాషా శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కళాశాలయందు సివిల్, ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, మరియు ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ విభాగాలలో ప్రతీ కోర్సుకు 60 సీట్ల చొప్పున మొత్తం 240 సీట్లు అందుబాటులో ఉన్నాయని అందులో 70 శాతం తల్లిదండ్రులను కోల్పోయిన నిరుపేదఅనాధ బాలికలకు, దివ్యాంగులకు 3 శాతం సీట్లను కేటాయించటం జరగుతుందని తెలిపారు. ఈ కళాశాలలో అడ్మిషన్లు పొందాలనే బాలికలు దరఖాస్తు ఫారాలు కలక్టరేట్లోని మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో తీసుకుని మే 10వ తేదీలోగా పూర్తి చేసి సమర్పించాలని అన్నారు. ఇతర సమాచారం కోసం 8520860785 ఫోన్ నెంబరుకు సంప్రదించాలని యాకూబ్ పాషా తెలిపారు.



# వజ్జ వారి ఇలవేల్పు పగిడిద్దరాజు జాతర

## – ముఖ్య అతిథిగా విచ్చేసిన రేగ సుధారాణి

**ఆళ్లపల్లి, ఏప్రిల్ 28 (మనం న్యూస్) :** మండల పరిధిలోని పెద్ద వెంకటాపురం గ్రామంలో కొలువై ఉన్న వజ్జా వారి ఇలవేల్పు పగిడిద్దరాజు దేవుని జాతర మ హో త్స వ ం గురువారం అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ జాతర కు ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే రేగ కాంతారావు సతీమణి రేగా సుధారాణి విచ్చేసి పగిడిద్దరాజు దేవున్ని దర్శించుకోనీ జాతర కార్యక్రమాలను వీక్షించడం జరిగింది, ఈ సందర్భంగా వెంకటాపురం సర్పంచ్ వాజ్జ నరసింహారావు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరం నుండి ఈ జాతరను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం జరుగుతుంది అని అన్నారు, ఈ జాతరను వజ్జ రమారావు, వజ్జా రామయ్య, వజ్జా నరసయ్య, వజ్జా లక్ష్మయ్య,వాజ్జా సుజాత, వజ వసంతరావు, వజ్జ చిరంజీవి, వజ్జ హరికృష్ణ, వజ్జ నరేష్,లు జాతర కార్యక్రమాలను జరిపించువారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కండె ప్రవీణ్, ఎండి ఆదాం, బోయిల్ల రాజు, శ్రీకాంత్ సంగీత్ ప్రశాంత్ బెండ బోయిన విజయం తదితరులు పాల్గొన్నారు.



# కౌలు బకాయిలు చెల్లించకపోతే భూముల వేలం

**కారేపల్లి రూరల్, ఏప్రిల్ 28 (మనం న్యూస్) :** ఏళ్ళ తరబడి దేవాదాయ భూములను సాగు చేసుకుంటున్న రైతులు కౌలు బకాయిలు చెల్లించకపోతే భూములు వేలం వేస్తామని దేవాదాయ శాఖా అధికారి బేల్‌సింగ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గుంపెళ్ళ గూడెం, గోవింద్ తండా కౌలు రైతులను కలిసి బకాయిలు చెల్లించాలని కోరారు. ఈసందర్భగా బేల్‌సింగ్ మాట్లాడుతూ మండలంలొ పర్సా అనంతరామయ్య ట్రస్టుకు సంబంధించి ఉసిరికాయలపల్లి, గేట్‌కారేపల్లి, మాధారం, గోవింద్‌తండా, చిన్నకట్టుగూడెం, గ్రామాలలొ సుమారు 900 ఎకరాలలొ దేవాదాయ భూములను రైతులు కౌలు చేసుకుంటున్నారన్నారు. గుంపెళ్ళగూడెం, గోవింద్‌తండా గ్రామాలలొ కౌలుబకాయిలు ఉండటంతొ రైతులతొ త్వరగా చెల్లించాలని మాట్లాడామన్నారు. పెండింగ్ బకాయిలు చెల్లించుకుంటూ సంబంధిత భూమిని వేలం వేస్తామన్నారు. దేవాదాయ శాకా సిబ్బంది మూడు సంవత్సరాలుగా నోటీసులు ఇచ్చినా ఎటువంటి స్పందన లేకపోవడంతొ దేవాదాయ శాక ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మే 17, 18, 19 వతేదీలలొ సర్వేనిర్వహించి పెండింగ్ బకాయిలు చెల్లించిన వారిని మాత్రమే భూములు సాగు చేసుకోవడానికి అర్హులుగా ప్రకటిస్తామన్నారు. ఈకార్యక్రమంలొ ఈవో వేణుగోపాలాచార్యులు, సిబ్బంది తోటకూరి వెంకటేశ్వర్లు, పర్సా సాయికుమార్, గణితి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పోలవరం ముంపు సమస్యపై కేంద్రంపై ఒత్తిడి తేవాలి

**– ముంపు నుండి భద్రాచలాన్ని కాపాడడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి**

**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు**




**భద్రాచలం, ఏప్రిల్ 28 (మనం న్యూస్) :** పోలవరం ప్రాజెక్టు బ్యాక్ వాటర్ తో ముంపు ప్రమాదం పొంచి ఉన్న భద్రాచలం పట్టణాన్ని కాపాడడానికి కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తెచ్చి రక్షణ చర్యలు తీసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు డిమాండ్ చేశారు. సిపిఎం భద్రాచలం పట్టణ స్థాయి జనరల్ బాడీ సమావేశం పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కేంద్ర జల సంఘం సమావేశంలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపుకు గురవుతుందని పేర్కొనడం జరిగిందని,ఈ నేపథ్యంలో ముంపునుండి భద్రాచలం రక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. భద్రాచలం పట్టణాన్ని పోలవరం ముంపు బారిన పడేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వం పై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని కరకట్టను పటిష్టపరిచి, ఎత్తు పెంచి, పొడిగించే దానికి కావలసిన నిధులను కేంద్రం నుండి రాబట్టాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టు కాబట్టి గోదావరి ఇరువైపులా కరకట్టలు నిర్మించే దానికి కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వాలని, ముంపుకు గురయ్యే ప్రాంతంలో నిర్వాసితులకు ఆర్,ఆర్ ప్యాకేజీ వర్తింపజేసి నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నియోజకవర్గ కో కన్వీనర్ కారం పుల్లయ్య, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు ఎం రేణుక సున్నం, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బండారు శరత్ బాబు, బి వెంకటరెడ్డి, వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, ఎన్ లీలావతి తదితరులు పాల్గొన్నారు..

# సమ్మెకు దిగిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

**– సమస్యల తీర్చే వరకు సమ్మె : మండల అధ్యక్షుడు తిలక్‌కిశోర్**




**కారేపల్లి, ఏప్రిల్ 28 (మనం న్యూస్) :** తమ సమస్యలు పరిష్కారించాలని కొరుతూ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మెబాట పట్టారు. రాష్ట్ర వ్యాప్తంగా పంచాయతీ కార్యదర్శుల సమ్మెలొ భాగంగా శుక్రవారం మండల కేంద్రంలొని ఎంపిడివో కార్యాలయం ఎదుట సమ్మెకు దిగారు. ఈసందర్భంగా మండల జేపిఎస్‌ల సంఘం మండల అధ్యక్షుడు భూక్యా తిలక్ కిశోర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధనల ప్రకారం గువు పూర్తైనా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయడంలొ నిర్లక్ష్యం వహించడం కారణంగానే సమ్మెకు దిగామన్నారు. మొదట తెలిపిన విధంగా మూడు సంవత్సరాలు ప్రోహిబేషనరీ పూర్తైనా మళ్ళి జీవో నెం 26 తీసుకుని ఒక సంవత్సరం గడువు పెంచారని అయినా పంచాయతీ కార్యదర్శులు ప్రభుత్వాన్ని గౌరవిస్తూ విధులుకు హాజరైయ్యారన్నారు. రెగ్యూలరైజ్ చేయాలని పలుమార్లు ప్రభుత్వ పెద్దలకు విన్నవించినా స్పందించలేదన్నారు. నాలుగు సంవత్సరాలుగా వెట్టి చాకిరి చేయించుకుని ఉద్యోగాలను రెగ్యూలరైజ్ చేయకపోవడం భాధకరమైన విషయమన్నారు. మండలంలొ 32 జూనియర్, ఇద్దరు ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదరుశలు ఉన్నారని వారందరిని రెగ్యూలరైజ్ చేయాలన్నారు. నాలుగు సంవత్సరాల కాలాన్ని సర్వీస్‌గా గుర్తించాలని, మరణించిన జూనియర్ కార్యదర్శల కుటుంబాలకు కారుణ్య నియామకాలు చేపట్టాలని, అందరిని రెగ్యూలరైజ్ చేసి సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలొ మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు హనుమంతరావు, రాకేష్, సురేష్, ప్రేమ్ , భూక్యా నిరంజన్, నాగేంద్రబాబు, రోజ, నాగలక్ష్మి, అనురాధా, ఉమా, లోకేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ గెలుపు అభివృద్ధికి మలుపు

**– రైతుబంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు**



**ఖమ్మం, ఏప్రిల్ 28 (మనం బ్యూరో) :** రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి, మరింత అభివృద్ధికి చేయూతనివ్వాలని రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు అన్నారు. బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ప్రత్యేక చొరవతో ఖమ్మం, అశ్వారావుపేట, కొత్తగూడెం, మధిర, పాలేరు, సత్తుపల్లి, వైరా నియోజకవర్గాలకు చెందిన 60 మంది లబ్దిదారులకు మంజూరైన రూ.23,06,000 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయా మండలాల పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలసి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ నిత్యం ప్రజల మధ్య ఉండి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పని చేస్తున్న నామ నాగేశ్వరరావును రానున్న ఎన్నికల్లో మంచి మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. నామ ముత్తయ్య ట్రస్ట్ ద్వారా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, పేద ప్రజల మదిలో సుస్థిర స్థానం ఏర్పాటు చేసుకున్న నామ నాగేశ్వరరావు ను మంచి మెజార్టీతో గెలిపించుకుంటే మరింత అభివృద్ధికి అవకాశం కల్పించినట్లేనని అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత ఒక్క కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రైతుబంధు, రైతు బీమ, ఉచిత కరెంట్, ఆసరా పెన్షన్లు వంటి సంక్షేమ పథకాలు ఒక వైపున, మరో వైపు అభివృద్ధిని ముందుకు తీసుకుపోతున్న బీఆర్ఎస్ కు రానున్న ఎన్నికల్లో భారీ మెజారిటీతో పట్టం కట్టాలని అన్నారు. జిల్లా టెలికం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ, వైరా ఎంపిపి వేల్పుల పావని, పార్టీ వైరా, బోనకల్ మండలాల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వర్లు, చేబ్రోలు మల్లిఖార్జునరావు, కొణిజర్ల మండల నాయకులు పోట్ల శ్రీను, దావ విజయ్ కుమార్, పార్టీ మధిర పట్టణ అధ్యక్షులు పల్లపోతుల వెంకటేశ్వర్లు, రైతుబంధు చింతకాని మండల నాయకులు మంకెన రమేశ్, బోనకల్ మండల నాయకులు ప్రసాద్, రెడ్డిబోయిన ఉద్దండు, అన్నపురెడ్డిపల్లి మండల నాయకులు వీరబోయిన వెంకటేశ్వర్లు, నాయకులు గొడ్డేటి మాధవరావు, వాకదాని కోటేశ్వరరావు, పార్టీ మధిర,వైరా నియోజకవర్గాల సోషల్ మీడియా ఇంచార్జ్ లు తాళ్ళూరి హరీష్, నరేష్ , నామ సేవా సమితి నాయకులు కృష్ణప్రసాద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈడిపిలో శిక్షణ పొందిన అభ్యర్ధులకు సర్టిఫికెట్లు అందజేసిన అడిషనల్ కలెక్టర్



**ఖమ్మం, ఏప్రిల్ 28 (మనం బ్యూరో) :** ఎంటర్ ప్రెన్యూర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ (ఈ.డి.పి) శిక్షణ పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమములో శిక్షణ పొందిన అభ్యర్దులకు వారడ్స్ స్వచ్ఛంద్ధ సేవా సంస్థ అందించే ప్రభుత్వ సర్టిఫికెట్స్‌ను అభ్యర్దులకు అదనపు కలెక్టర్ ఎన్.మధుసూదన్, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అజయ్ కుమార్ అందజేశారు. శుక్రవారం ఐడిఓసి జనరల్ మేనేజర్ పరిశ్రమల శాఖ కార్యాయలంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అభ్యర్ధులకు వారు సర్టిఫికేట్ లను అందించి దిశ నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత పరిశ్రమలను నెలకొల్పేందుకు కావలసిన శిక్షణను, మహిళా అవగాహన మరియు గ్రామీణా భివృద్ధి స్వచ్ఛంద సంస్థ వారడ్స్ ఆధ్వర్యంలో ఖమ్మం వైరా రోడ్డు స్కిల్ ఇండియా శిక్షణ కేంద్రం నందు పరిశ్రమల అభివృద్ధి కార్యక్రమం ఇ.డి.పి శిక్షణ కార్యక్రమంలో విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులు వ్యాపారముల స్థాపించడానికి కావలసిన అర్హతలు సంబంధిత పత్రాలు గురించి వారు తెలియ జేశారు. ఎల్.డి.ఎం శ్రీనివాస్ మాట్లాడుతూ శిక్షణ పొందిన అభ్యర్థులు పరిశ్రమల స్థాపనకు బ్యాంకు సంబంధిత సబ్సిడీ రుణాలు ఎలా దరఖాస్తు చేసుకోవాలో పూర్తి సమాచారం తెలియజేశారు.కార్యక్రమంలో వారడ్స్ సంస్థ ప్రతినిధులు శిల్ప,సురేష్ , రాంప్రసాద్, దానియేలు మరియు రామకృష్ణ పాల్గొన్నారు

# కార్మికుల పని ప్రాంతాల్లో 137వ మేడే ను ఘనంగా నిర్వహించాలి

**– సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ పిలుపు**



**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 28 (మనం ప్రతినిధి) :** అసంఘటిత కార్మికులు పని ప్రాంతాల్లో మేడే ను ఘనంగా నిర్వహించాలను సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ అన్నారు. కొత్తగూడెం పట్టణంలో అసంఘటిత కార్మికుల వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే విశిష్టత ను తెలుపుతూ, కరపత్రాలు పంపిణీ చేస్తూ విస్తృత ప్రచారం నిర్వహించడం జరిగింది. పలు ప్రాంతాల్లో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ పాల్గొని మాట్లాడుతూ చికాగో అమరవీరుల స్ఫూర్తితో మేడే ను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నదనీ, 8 గంటల పని దినాల కోసం, పోగుబడ్డుతున్న సంపద అందరికీ సమానంగా పంపిణీ చేయాలని, పనికి తగ్గ ప్రతిఫలం దక్కించుకోవాలని జరిగిన మహా ఉద్యమంలో అమర వీరులు తమ ప్రాణాలని తృణ ప్రాయంగా ప్రపంచ కార్మికులకు పోరాట లకు దిక్సూచిగా అర్పించిన చికాగో అమరవీరుల రక్త తర్పణమే మేడే అని అన్నారు. మేడే సందర్భంగా అన్నీ ప్రాంతాల్లో ఎర్ర జండలను, దిమ్మెలని, తోరణాలు అలంకరించి ఒక పండగ వాతావరణం తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్యామ్, వెంకటేశ్వర్లు, పాష, లక్ష్మి, సుమ తదితరులు పాల్గొన్నారు.

# మేడే కార్యక్రమాన్ని విజయవంతం చేయండి : సిఐటియు




**సత్తుపల్లి టౌన్, ఏప్రిల్ 28 (మనం న్యూస్) :** మేడే కార్యక్రమం విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు కోలికపోగు సర్వేశ్వర రావు పిలుపునిచ్చారు . సిఐటియు సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిఐటియు రంగాల బాధ్యుల సమావేశం ప్రకాష్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలికపోగు సర్వేశ్వరరావు మాట్లాడుతూ మే డే అనేది కొన్ని వేల మంది కార్మికుల బలిదానం తో ఏర్పడ్డదని, కార్మికులు అందరూ ఐక్యంతో ఈ కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను కార్మిక చట్టాలను తొలగించాలని చూస్తుందని, కార్మికులు యూనియన్లు ఏర్పరచకుండా, చట్టాలు చేస్తుందని ఇట్లాంటి సమయంలో కార్మికులందరూ ఐక్యంగా పోరాటాల నిర్వహించాలన్నారు. పోరాడి ఎనిమిది గంటల పని విధానాన్ని తెచ్చుకున్నారని దీనిని ఇప్పుడు 24 గంటల పని విధానాలుగా మార్చే ప్రయత్నాలు చేస్తుందన్నారు. మేడే కార్యక్రమంలో కార్మికులందరు పెద్ద సంఖ్యలో పాల్గొనాల జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో వలి ప్రకాష్ మాధవరావు, జిలాని మట్టపర్తి శ్రీనివాస్, వెంకటేశ్వరావు, చెరుకు శ్రీను, రాజేష్, రవి, దివాకర్ తదితరులు పాల్గొన్నారు

# బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌పై కేసు నమోదు చేయాలి

## – సీఐటీయూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, ఏఐకేఎస్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిరసన

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 28 (మనం ప్రతినిధి)** : లైంగిక వేధింపుల ఆరోపణల్లోనూ ఎఫ్ఐఆర్ నమోదు చేయక పోవడమేమిటని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు అన్నవరపు కనకయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజె రమేష్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ లు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు, శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలో సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, ఎస్ ఎఫ్ ఐ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు,ఈ సందర్భంగా రేపాకుల శ్రీనివాస్ అద్యక్షతన జరిగిన సభలో వారు పాల్గొని మాట్లాడుతూ బిజెపి పార్లమెంటు సభ్యుడు, భారత రెజ్లింగ్ ఫెడరేషన్ చీఫ్ బ్రిజ్భూషణ్ శరణ్ సింగ్ లైంగికవేధింపులకు పాల్పడుతున్నాడనీ, ఆయనను శిక్షించి అరెస్టుచేయాలంటూ రెజ్లర్లు అనేకనెలలుగా పోరాడుతున్నారని తెలిపారు.



అంతర్జాతీయ వేదికలమీద భారత్ తలెత్తుకొనేలా చేసినవారు ఇలా న్యాయం కోసం వీధినపడి, కేసుపెట్టమని పోలీసులకు చెప్పాలంటూ న్యాయస్థానం తలుపులు తట్టాల్సిరావడం దేశం యావత్తూ తలదించుకొనే విషయమని అన్నారు,ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్,,డి, వీరన్న,కొట్టె నవీన్,తాళ్ళపల్లి క్రిష్ణ, బాలక్రిష్ణ, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన కిన్నెరసాని పైప్ లైన్ మరమ్మతులు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 28 (మనం ప్రతినిధి)** : కొత్తగూడెం మున్సిపాలిటీ పట్టణంలోని 36 వార్డులకు కిన్నెరసాని నీటి సరఫరా చేసే 800 షియస్.సి పైపు లైన్ రేగళ్ళ మండలం పెద్ద తండా కాల్వ తండా వద్ద గురువారం పైపు లైన్ పైన కొన్నిలీకులు ఏర్పడి కొత్తగూడెం పట్టణము యందు నీటి సరఫరా నిలిచిపోయింది. కొత్తగూడెం నియోజక వర్గ శాసన సభ్యులు వనమా వెంకటేశ్వరరావు, జిల్లా కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ ఆదేశాల ప్రకారం, రేగళ్ళ మండలం కాల్వ తండా వద్ద నూతనంగా నిర్మించిన హెడ్వర్క్స్ వద్ద కె.టి.పి.యస్ కెనాల్ నుండి నీటి కాలువ నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టినట్లు మున్సిపల్ ఛైర్మన్ కాపు సీతాలక్ష్మి తెలిపారు. ప్రస్తుత వేసవి కాలము దృష్ట్యా పట్టణ ప్రజలకు నీటి కొరత ఏర్పడా కుండా పైప్ లైన్ లీకేజీ మరమ్మత్తుపనులను చైర్ పర్సన్, కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమీషనర్ జి రఘు , డి.ఇ టి నవీన్ కుమార్ లు శుక్రవారం తెల్లవారుజామున 5 గంటలనుండి కిన్నెరసాని నీటి సరఫరా చేసే పైప్ లైన్ వద్ద ఉండి మిషనరీతో యుద్ధ ప్రాతిప్రధికన మరమ్మత్తు పనులు చేపట్టినట్లు ఛైర్మన్ కాపు



సీతాలక్ష్మి తెలిపారు. ఈ మరమ్మతు కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఇ డి.రాము, టిశపి యస్ బి ప్రభాకర్, వార్డు కౌన్సిలర్లు ధర్మరాజు, పరమేష్ యాదవ్, అంబుల వేణు గోపాల్, బీఆర్ఎస్ నాయకులు మాదా శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# నిందితులపై 307 సెక్షన్ నమోదు చేయాలి

## – శ్రీకాంత్‌కి న్యాయం జరగకపోతే పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తాం

## – ఎంఎస్పి రాష్ట్ర నాయకులు ఏపూరి వెంకటేశ్వర్లు

**మధిర, ఏప్రిల్ 28 (మనం న్యూస్):** బోనకల్ మండల కేంద్రంలోని శ్రీ దుర్గా పిక్చర్ ప్యాలెస్ ఎదురుగా మంగళవారం రోజున ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం చిట్యాల గ్రామానికి చెందిన కొదిమల శ్రీకాంత్ అనే దళిత యువకుడిని కొంతమంది వ్యక్తులు మూకుమ్మడిగా దాడి చేసిన సంఘటనలో నిందితులపై 307 కేసును నమోదు చేయాలని, పోలీస్ వారు రాజకీయ ఒత్తిళ్లకు తల్లొగ్గి కేసును తక్కువ శిక్ష పడే సెక్షన్లు మాత్రమే నమోదు చేయడంపై దళిత సంఘ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం పోలీస్ స్టేషన్ ఎదురుగా సుమారు వందమంది ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ కార్యకర్తలు,నాయకులు పోలీస్ స్టేషన్ ఎదురుగా బైఠాయించి బాధితుడికి న్యాయం జరగాలని పెద్ద ఎత్తున నినాదాలతో ధర్నా నిర్వహించారు.



**ఏసీపీ రెహమాన్ వివరణ :**

బాధితుడి సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని దర్యాప్తు అనంతరం నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# 12వ రోజుకు చేరిన దీక్ష.. ః బిక్షాటన చేసిన వివోఏలు

**కరకగూడెం, ఏప్రిల్ 28 (మనం న్యూస్):** ఐకెపి వివోఎ ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం కొనసాగుతున్న సమ్మె ప్రభుత్వం స్పందించే వరకు నిరవధిక సమ్మె 12 రోజుకు చేరింది. 12 రోజున బిక్షాటన చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. దీర్ఘకాలికంగా నెలకొన్న సమస్యలు పరిష్కారం కోసం గతంలోనే అనేక వినతి పత్రాలు టోకెన్ సమ్మెలు చేసి ప్రభుత్వానికి నివేదించిన పట్టించుకోని పక్షంలో సమ్మె చేయాల్సి వచ్చిందని ఈ సమ్మె నిరవధికంగా ప్రభుత్వం స్పందించే వరకు జరుగుతుందని ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని వారు హెచ్చరించారు ఐకెపి వివోఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం 26,000 ఇవ్వాలని, 10 లక్షల సాధారణ బీమా, ఆరోగ్య బీమా సౌకర్యం కల్పించాలని, గ్రేడింగ్ తో సంబంధం లేకుండా



ప్రతి నెల వేతనాలు విడుదల చేయాలని, అర్హులైన సిసిలుగా ప్రమోషన్ కల్పించాలని, వివిధ డిమాండ్స్ పై నినాదాలు చేశారు ఈ కార్యక్రమంలో ఐకెపి వివోఏలు రమాదేవి, వెంకన్న ,పాపారావు,లావణ్య ,లక్ష్మీనారాయణ, సత్యవతి, సారక్క, సునీత, పద్మ, పాపారావు, నరసింహారావు, ముత్తయ్య, మల్లయ్య, గోపాలరావు, వెంకటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# బిక్షటన చేస్తూ వినూత్న పద్ధతిలో విఒఏల నిరసన

**ఆళ్లపల్లి, ఏప్రిల్ 28 (మనం న్యూస్)** : రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న వి ఒ ఎ లా నిరువధికా సమ్మెలో భాగంగా శుక్రవారం (సి ఐ టి యు అనుబంధ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మండలంలో విఒఏ లు వినుత్న



పద్ధతిలో బిక్షటన చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గ్రామ దీపికల న్యాయపరమైన డిమాండ్లను పెండింగ్లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో(సిఐటియు అనుబంధ) మండల కమిటీ అధ్యక్షులు దొడ్డి రాము, ప్రధాన కార్యదర్శి వానపాకల నాయుడు, కోశాధికారి వనపర్తి జయశ్రీ, సహాయ కార్యదర్శి సుభద్ర, ఉపాధ్యక్షులు తాళ్లపల్లి వెంకట్ నారాయణ, కమిటీ సభ్యులు రమణ, కళ్యాణ్, నాగేశ్వరరావు, శ్రీలత, ఊర్మిళ, సమ్మక్క, బుజ్జమ్మ, రాజశేఖర్, రజిత, అశ్విని, గ్రామ దీపికలు పాల్గొన్నారు

# పంచాయతీ జూనియర్ కార్యదర్శులు సమ్మె బాట

**మధిర, ఏప్రిల్ 28 (మనం న్యూస్):** పంచాయతీ కార్యదర్శుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శుల సంస్థల పరిష్కరించాలని జేఏసీ రాష్ట్ర



కమిటీ పిలుపులో భాగంగా పంచాయతీ కార్యదర్శులు స్థానిక మండల పరిషత్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలకు సిఐటియు, వ్యవసాయ కార్మిక సంఘం, డివైఎఫ్ఐ ఎస్ఎఫ్ఐ సంఘీభావం తెలిపాయి. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శుల రెగ్యులర్ చేసే జీవో వెంటనే విడుదల చేయాలని, 4 సంవత్సరాల ప్రొఫెషన్ కాలాన్ని రెగ్యులర్ గా గుర్తించాలని, ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను అందర్నీ జెపిఎస్ కార్యదర్శులుగా ప్రమోట్ చేస్తూ పనిచేసిన కాలాన్ని పరిగణించి వారిని కూడా రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. మరణించిన పంచాయతీ కార్యదర్శి కుటుంబాల కారుణ్య నియామకాలు నియమించాలి. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పడకంటి మురళి, వ్యవసాయానికి సంఘం జిల్లా నాయకులు తేలపోలు రాధాకృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మద్దాల ప్రభాకర్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వడ్రానపు మధు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో భారీగా ఎంపిడిఓల బదిలీలు

**భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 28 (మనం ప్రతినిధి)** : జిల్లాలో 16 మంది ఎంపిడిఓలను బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ అనుదీప్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన ఎంపిడిఓలు వారికి కేటాయించిన స్థానాల్లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు. ఆళ్ళపల్లి ఎంపిడిఓ ఎం మంగమ్మను చుంచుపల్లికి, చుంచుపల్లి ఎంపిడిఓ ఎస్ రమేష్ ను లక్ష్మీదేవిపల్లికి, లక్ష్మీదేవిపల్లి ఎంపిడిఓ ఎం రామారావును ఆళ్ళపల్లికి, చుండ్రుగొండ ఎంపిడిఓ డి అన్నపూర్ణ అన్నపురెడ్డిపల్లికి, అన్నపురెడ్డిపల్లి ఎంపిడిఓ జి రేవతి చండ్రుగొండకు, సస్పెన్షన్లో ఉన్న ఎంపిడిఓ బి శంకర్ ను కరకగూడెంకు, కరకగూడెం ఎంపిడిఓ డి శ్రీను ములకలపల్లికి, ములకలపల్లి ఎంపిడిఓ సిహెచ్ నాగేశ్వరరావును దమ్మపేటకు, దమ్మపేట ఎంపిడిఓ పినపాకకు, దుమ్ముగూడెం ఎంపిడిఓ ఎం చంద్రమౌళి మణుగూరుకు, మణుగూరు ఎంపిడిఓ కె వీరబాబును టేకులపల్లికి, టేకులపల్లి ఎంపిడిఓ డి బాలరాజు ఇల్లందుకు, ఇల్లందు ఎంపిడిఓ బి అప్పారావును పాల్వంచకు, పాల్వంచ ఎంపిడిఓ జి రవీంద్ర ప్రసాద్ ను చర్లకు, వెయిటింగ్ లో ఉన్న జి శ్రీనివాసరావును అశ్వారావుపేటకు, దుమ్ముగూడెం ఎంపిఒ జి ముత్యాలరావును తదుపరి ఆదేశాలు వెలువడే వరకు (ఫుల్ అడిషనల్ ఛార్జ్) ఎంపిడిఓగా బదిలీ చేసారు.

# బొడ్రాయి నిర్మాణానికి విరాళం అందించిన ధనసరి సూర్య

**ఆళ్లపల్లి, ఏప్రిల్ 28 (మనం న్యూస్)** : మండల కేంద్రంలోని మార్కోడు గ్రామం పంచాయతీ డబుల్ బెడ్ రూమ్ కాలనీ లో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంకు ములుగు ఎమ్మెల్యే సీతక్క తనయుడు ధనసరి సూర్య 5000



రూపాయల విరాళంగ సహాయం చేయగా వాటిని కాంగ్రెస్ మండల నాయకులు చేతుల మీదుగా శుక్రవారం కాలనీ వారికి అందించారు,ఈ కార్యక్రమంలో పడిగా సమ్మయ్య, పాయం రామ నరసయ్య, తాళ్లపల్లి చిరంజీవి, సుతారి కృష్ణ, ఇర్పా నాగేష్, కొమరం వెంకటేష్ తాళ్లపల్లి రమేష్, తాళ్లపల్లి కృష్ణారి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అత్యాధునిక హంగులతో మినీ స్టేడియం

## రూ. 3 కోట్ల 40 లక్షలతో నిర్మాణం
## నేడు మంత్రిచే ప్రారంభం





**కల్లూరు, ఏప్రిల్ 28 (మనం న్యూస్):** ఆలస్యం... అమృతం.. విషమన్న పెద్దల మాటలు కల్లూరు మినీ స్టేడియం నిర్మాణంలో అమృతాన్నే మిగిల్చిందని చెప్పవచ్చు.ఏ కార్యమైన సకాలంలో పూర్తి చేసినప్పుడే సరైన ఫలితాలు వస్తాయని అందరికీ తెలుసు. కానీ కొన్ని కార్యాలు కాలానుగుణంగా ఫలితాలనిస్తాయి. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూసిన మండల ప్రజల కల నేటితో నెరవేరనున్నది. మినీ స్టేడియం మంజూరు కొంత ఆలస్యమైనప్పటికీ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సహకారంతో మంజూరై అతి తక్కువ సమయంలో జిల్లాలోనే అత్యాధునిక టెక్నాలజీతో నిర్మాణం పూర్తి చేసుకొని నేడు పర్యాటక, క్రీడశాఖ మాత్యులు శ్రీనివాస్ గౌడ్ తో ప్రారంభానికి సిద్ధమైనది.ఉడెన్ తో సెటిల్ కోర్టులుఇండోర్ స్టేడియంలో రెండు సెటిల్ కోర్టులు టేకు చెక్కలతో సెంట్రల్ లైటింగ్ సిస్టంతో నిర్మించబడింది. క్రీడాకారులకు స్త్రీ పురుషులకు వేరువేరుగా దుస్తులు మార్చుకొనుటకు ప్రత్యేక గది, మరుగుదొడ్లు, వ్యక్తిగత లాకర్ తో నిర్మించబడ్డాయి. రెండు టేబుల్ టెన్నిస్ కోర్ట్ లు నిర్మాణం కానున్నాయి.సింథటిక్ రబ్బరు తో కబడ్డీ కోర్టుఖమ్మం జిల్లాలోనే మొట్టమొదటి సింథటిక్ కబడ్డీ కోర్టు నిర్మాణం. దాదాపు ఆరు లక్షల రూపాయలు హెచ్చించి జిల్లాలోని మొట్టమొదటి సింథటిక్ రబ్బరు( 1₹1)తో కబడ్డీ కోర్టు నిర్మాణం.దీనికి ప్రత్యేకమైన మ్యాట్ లు ఉపయోగించనున్నట్లు తెలియజేశారు.ముజాహిక్ పద్ధతిలో బాస్కెట్ బాల్ కోర్టుజిల్లా కేంద్రంలో కూడా లేని విధంగా ముజాహిక్ పద్ధతిలో బాస్కెట్ బాల్ కోర్టు నిర్మాణం జరిగింది. కోటి 50 లక్షలు వ్యయంతో నిర్మించారు. నిర్మాణంలో 30 ,20 ,10 ఎం ఎం కంకరతో పాటు బేబీ షిప్స్ వాడడం వల్ల క్రీడాకారులకు గాయాలు పాలు కాకుండా స్పష్టమైన స్కిల్స్ నేర్చుకోవడానికి ఉపయోగపడుతుందని, సింథటిక్ పెయింటింగ్ వాడటం వల్ల మరింత రెట్టింపైన ఉత్సాహంతో క్రీడాకారులు ముందుకు వెళ్లేందుకు సహాయపడుతుందని తెలియజేశారు.జాతీయస్థాయి పోటీలకు అనుగుణంగా...జాతీయస్థాయి పోటీలకు అనుగుణంగా 400 మీటర్ల రన్నింగ్ ట్రాక్, క్రికెట్ క్రీడాకారుల కోసం రెండు క్రికెట్ నెట్ ప్రాక్టీస్ నిర్మాణాలు, అవుట్ డోర్ కబడ్డీ కోర్టు ,వాలీబాల్, ఖోఖో, పుట్ బాల్ ఓపెన్ జిమ్ వంటి భారతదేశంలో పుట్టి ప్రపంచ దేశాలకు పరిచయమైన ఆటలకు అనుకూలంగా నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు.అనుకున్నది తడువుగా మంజూరు అయినట్లయితే కల్లూరు ప్రాంత ప్రజలకు ఇన్ని రకాల ప్రయోజనాలు ఉన్న క్రీడలకు బహుశా అవకాశం ఉండేది కాదేమో.. స్టేడియం నిర్మాణానికి సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కృషి మరువలేనిదని చెప్పవచ్చు. స్టేడియం మంజూరు కోసం ఆయన చేసిన కృషి అమోఘమని మండల ప్రజలు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఏది ఏమైనా మినీ స్టేడియం నిర్మాణంతో మండల ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. నేటి ప్రారంభంతో క్రీడాకారులకు మంచి ఘడియలు వచ్చాయని మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అవకాశాలు ,సరైన సదుపాయాలు లేనప్పుడే ప్రతి సంవత్సరం ఒకరు లేక ఇద్దరు అంతకుమించి కూడా క్రీడా పాఠశాలలో సీట్లు సాధించిన ఘనత మండలానికి ఉంది. జిల్లా రాష్ట్ర జాతీయ స్థాయిలో ఎంతోమంది క్రీడాకారులు గెలుపొంది మండలానికి పేరు ప్రఖ్యాతులు తెచ్చిన సంఘటనలు కోకొల్లలు. మినీ స్టేడియం రూపంలో అత్యాధునిక టెక్నాలజీతో క్రీడాకారులకు సకల సౌకర్యాలు ఉండడం మండల స్థాయిని మరింత ఉన్నత శిఖరాలకు చేర్చుతారనడంలో ఇటువంటి సందేహం లేదని క్రీడాభిమానులు,మండల ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మండల స్థాయి ఈ తరహాలో ఉంటుందో వేచి చూడాల్సిందే... కానీ మినీ స్టేడియం నిర్మాణం మండల స్థాయిని కచ్చితంగా పెంచుతుందని జాతీయస్థాయి క్రీడలు కూడా కల్లూరులో జరుగుతాయని సంతోషం వ్యక్తపరుస్తున్నారు.

# కామర్స్ విద్య తో ఉజ్వల భవిష్యత్తు

## ఆర్జేసి కామర్స్ డే లో కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ



**ఖమ్మం, ఏప్రిల్ 28(మనం న్యూస్) :** కామర్స్ విద్య ను అభ్యసించిన విద్యార్థులకు సమాజం లో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఎస్.బి. ఐ.టి.,ఆర్జేసి విద్యా సంస్థల అధినేత గుండాల కృష్ణ అన్నారు. ఖమ్మం నగరం లో ని ట్రంక్ రోడ్ ప్రాంతంలో గల ఆర్జేసి డిగ్రీ కళాశాల కామర్స్ డే కార్యక్రమం శుక్ర వారం కళాశాల ఆవరణ లో వేడుకగా జరిగింది.ఈ కార్యక్రమానికి కృష్ణ ముఖ్య అతిధి గా హాజరై మాట్లాడారు.విద్యార్థులు సత్ప్రవర్తనకలిగ, మంచి నడవిక ను కలిగి తల్లిదౌండ్రులు,అధ్యాపకులు,పెద్దల పట్ల గౌరవ భావంతో మెలగాలని సూచించారు.ఇప్పటివరకు కళాశాల విద్యార్థులు వేలాది మంది ప్రభుత్వ అధికారులు గా,బ్యాంకర్లుగా, సైంటిస్టు లుగా స్థిర పడినారని,ఇదే ఒరవడిని ప్రస్తుత విద్యార్థులూ కొనసాగించాలని ఆకాంక్షించారు.సమాజంలో కామర్స్ విద్య ను అభ్యసించిన వారికి ఉద్యోగ అవకాశాలు మెండు గా ఉన్నాయన్నారు.సమాజంలో ఎవరైనా సరే చార్టెడ్ అకౌంటెంట్ దగ్గరకు వెళ్లాల్సి ఉంటుందని,వారి పని చేసే అవకాశం కామర్స్ విద్యను అభ్యసించినవారికి మాత్రమే ఉంటుందన్నారు.దీనితో పాటు బ్యాంకర్లు గా,పలు రంగాల అధికారులు గా కామర్స్ విద్యార్థులు రాణించ వచ్చన్నారు.సమాజంలో వున్న అవకాశాలను వినియోగించు కొనేందుకు విద్యార్థులు ప్రణాళిక ప్రకారం ముందుకు సాగాలని అన్నారు.గతంలో యూనివర్సిటీ స్థాయి లో మొదటి స్థానం సాధించడం తో పాటు,పలువురు విద్యార్థులు పలు రంగాలలో ఉన్నత శిఖరాలు అధిరోహించిన చరిత్ర ఆర్జే సి కళాశాల కు ఉందని,దీనిని పునరావృతం చేయాలని ఆకాంక్షించారు. విద్య తో పాటు సామాజిక స్పృహ కలిగి సమాజం లో జరిగే చెడు ను వ్యతిరేకిస్తూ మంచి ని ప్రోత్సహించాలని పేర్కొన్నారు.అలాగే తాము వృద్ధి లోకి వచ్చేందుకు స్నేహితులను పెంచుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ యం. శివ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీ పతి,వైస్ ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య, అధ్యాపకులు రోషన్ తో పాటు పలువురు అధ్యాపకులు, ఉ ద్యోగులు తదతరులు పాల్గొన్నారు...




# మోడల్ ఎంసెట్ పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి

## ప్రముఖ వైద్యురాలు కాట్రగడ్డ యమున
## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు

**ఖమ్మం, ఏప్రిల్ 28(మనం న్యూస్):** ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోడల్ ఎంసెట్, నీట్ పరీక్ష ను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని, ప్రముఖ వైద్యురాలు కాట్రగడ్డ యమున అన్నారు. ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శ్రీ చైతన్య జూనియర్ కళాశాల న్యూ జనరేషన్ క్యాంపస్ లో పేపర్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లా అధ్యక్షులు టి .ప్రవీణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ కాట్రగడ్డ. యమున గారు మాట్లడుతూ విద్యార్థులలో పరీక్షలు అంటే భయం పోగొట్టానికి ,ఎంసెట్ పరీక్షలో ఎలా రాణించేందుకు ఈ పరీక్ష ఉపయోగ పడుతుందని అన్నారు. దీనిని ప్రతి విద్యార్థి ఉపయోగించుకోవాలని అన్నారు. విద్యార్థుల అవగాహన కోసం ఎస్ఎఫ్ఐ ఇలాంటి టెస్టులు నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ సంఘాని అభినందించారు.

### 20 ఏళ్లుగా నిర్వహణ

ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి టి.నాగరాజు మాట్లడుతూ గత 20 సంవత్సరాల నుండి చుక్కా రామయ్య పరివేక్షణలో రాష్ట్ర వ్యాప్తంగా ఈ టెస్టు నిర్వహిస్తున్నామని ఈ టెస్టులో రాణించిన విద్యార్థులు పబ్లిక్ పరీక్ష లో సైతం మంచి ర్యాంకులు పొందుతున్నారని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద విద్యార్థులకు సరైన అవగాహన కల్పించాలని ఈ టెస్టు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కళాశాల డీన్ గోపాలకృష్ణ, వర్మ గార్లు విద్యార్థుల అవగాహన కోసం ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న ఈ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర కన్వీనర్ తరుణ్ నగర్ నాయకుడు శివ, కౌశిక్, మౌనిక రాగిణి నవ్య, కళాశాల సిబ్బంది రజిని, చిత్ర, యమున, మానస, ఉమామహేశ్వరి తదితరు పాల్గొన్నారు.

# నేడు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్, నీట్పై పరీక్ష



**ఖమ్మం, ఏప్రిల్ 28(మనం న్యూస్) :** మే నెలలో జరిగే ఎంసెట్, నీట్ ఎగ్జామ్ దృష్టిలో ఉంచుకొని విద్యార్థులలో ఉన్న బయాందోళన తొలిగొంచేందుకు, ఎంసెట్, నీట్ రాసే విద్యార్థులకు అవగాహనా కల్పించేదుకు గాను ఈ నెల 29 న మోడల్ ఎంసెట్, నీట్ ఎగ్జామ్ ను నిర్వహిస్తున్నట్లు ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఇటికల రామకృష్ణ తెలిపారు. గురువారం సీపీఐ కార్యాలయం లో జరిగిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం లో అయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రధాన సెంటర్ లలో ఎగ్జామ్ ను నిర్వహిస్తున్నట్లు అయన పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా మోడల్ ఎంసెట్, నీట్ ఎగ్జామ్ లు నిర్వహిస్తున్నట్లు, ప్రభుత్వ కళాశాలలలు విద్యార్థులకు ఎటువంటి రుసుము లేకుండా ఉచితంగా నిర్వహిస్తున్నట్లు, ప్రవేటు కళాశాల విద్యార్థుల 100 రూపాయలు రుసం వసులు చేస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 8106146993 9398191241 ,9666680674 నెంబర్లను సంప్రదించాలని అయన కోరారు.ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు సుభాని ,రాజ్, శివ సతీష్ సందీపు మణిదీప్ నవీను బిట్టు భాష వెంకటేష్ గోపి తదితరులు పాల్గొన్నారు

# తక్షణం అంటే ఎన్ని నెలలు ముఖ్యమంత్రి గారు...!

- రోజులు గడుస్తున్నా రైతులకు అందని నష్టపరిహారం
- కల్లాల్లో ఉన్న ప్రతిగింజను కొనాల్సిందే
- పంటనష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ.20వేలు చెల్లించాలి
- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి డిమాండ్
- వేంసూరు మండలంలో వరిధాన్యం పరిశీలన



**సత్తుపల్లి, ఏప్రిల్ 28(మనం న్యూస్) :** ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లాలో 45రోజుల క్రితం పర్యటించినప్పుడు పంట నష్టపోయిన మొక్కజొన్న రైతులకు తక్షణమే ఎకరాకు రూ.లక్ష చొప్పున ఇస్తానన్నారు.... కానీ నేటికీ ఆ పరిహారం అందిన పాపాన పోలేదు. అస్సలు తక్షణం అంటే ఎన్ని నెలలు ముఖ్యమంత్రి గారు...! ఆరునెలలా... తొమ్మిది నెలలా... సంవత్సరమా...! మీరే చెప్పండి అంటూ ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి కేసీఆర్ ను విమర్శించారు. వేంసూరు మండల పర్యటనలో భాగంగా భీమవరం, వెంకటాపురం, కల్లూరుగూడెం, చిన్నమల్లెల, కె.జి. మల్లెల గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానికంగా ఉన్న వరిధాన్యాన్ని పరిశీలించి మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు వరి, మొక్కజొన్న, మామిడి, ఇతర కూరగాయల పంటలు ఆగమయ్యాయని విచారం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వాలు ఉన్నప్పుడు రైతులకు న్యాయం జరిగేదని కానీ కేసీఆర్ ప్రభుత్వంలో అది కానరావడం లేదని విమర్శించారు. రైతు బంధు పేరుతో అరకొర డబ్బులు ఇస్తూ రైతన్నలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. రైతుల గోస, బాధ, ఆవేదన కేసీఆర్ కు అస్సలు పట్టడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ ను తన ఇంట్లో సొమ్ము గానీ, బ్యాంకు అకౌంట్లో ఉన్న సొమ్ము గానీ రైతులకు ఇవ్వమని అడగటం లేదని ప్రజల సొమ్మునే వారికి నష్టపరిహారంగా ఇవ్వమని అడుగుతున్నట్లు పేర్కొన్నారు. తక్షణమే కల్లాల్లో ఉన్న ప్రతి వరి ధాన్యపు గింజను, మొక్కజొన్నను కొనుగోలు చేయాలన్నారు. అదేవిధంగా పంట నష్టపోయిన వరి, మొక్కజొన్న, మామిడి, ఇతర కూరగాయల రైతులకు ఎకరాకు రూ. 20వేల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. యుద్ధప్రతిపాదికన ఈ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తిచేయాలన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డీసీసీబీ మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, నారపోగు వెంకట్, అట్లూరి సత్యనారాయణ రెడ్డి ఉన్నారు.

## ఐకిపీఓల సమ్మెకు ఏఐటీసీ అండ



**దమ్మపేట, ఏప్రిల్ 28(మనం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట లో ఐకెపి వివో ఏ లా నిరవధిక సమ్మె 12రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నారాటి ప్రసాద్ సిపిఐ జిల్లా నాయకులు కామ్రేడ్ యార్లగడ్డ భాస్కర్ రావు ఐకెపి వి ఓ ఏ ల సమస్యల పరిష్కారం కోసం నిర్మథిక సమస్య చేస్తున్న మీకు ఏఐటీయూసీ అండగా ఉంటుందని తెలియజేశారు ఈ సమస్యను పరిష్కారం కోసం ఏఐటియుసి నిరంతర పోరాటాలు చేస్తుందని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ హామీ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐకెపి వి ఓ ఏ లను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని ఉద్యోగ భద్రత కల్పించాలని వీరికి కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా 10 లక్షల రూపాయలు సాధారణ భీమ ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు అదేవిధంగా సే ర్ప ఐడి కార్డులు ఇవ్వాలని సంఘం గ్రేడింగ్ తో సంబంధం లేకుండా ప్రతినెల వేతనాలు వివో ఏ ల వ్యక్తిగత ఖాతాలో జమ చేయాలని ఆయన కోరారు ప్రతి బ్యాంకులో కనీస సౌకర్యాలు లేకుండా ఉన్నాయని చిన్నచిన్న సమస్యలు బ్యాంకుకు వచ్చినవారికి కనీసం మంచినీటి సౌకర్యం టాయిలెట్స్ కల్పించాలని కల్పించే పరిస్థితి ఏ బ్యాంకు లోను లేదని వీరిని కనీసం మనుషులుగా నైనా గుర్తించాలని ఈ పద్ధతి మార్చుకోవాలని ఆయన హితవు పలికారు ఐకెపి వివో ఏ ల సమస్యలపై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని ఆయన తెలియజేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కర రావు విఓఏల సంఘం జిల్లా నాయకులు ముదిగొండ మహా లక్ష్మి ,టజు సఫియా , విజయ్ , రాధ , సునీత మరియు మహిళా మండలి నాయకురాలు కుమారి , వెంకట లక్ష్మి ,పుష్ప లీల తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశం



**దమ్మపేట, ఏప్రిల్ 28(మనం న్యూస్):** దమ్మపేట మండలం లచ్చాపురం గ్రామంలో ఇంటింటికి తెలుగుదేశం నిర్వహించారు. టీటీడీపీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ గారి ఆదేశాల మేరకు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు తెలియజేస్తూ ఇంటింటికి తెలుగుదేశం కరపత్రాలు అందజేయడం జరిగింది. అశ్వరావుపేటనియోజకవర్గం అభివృద్ధి జరిగింది అంటే అది తెలుగుదేశం హయంలోనే అనేది ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో అశ్వరావుపేట తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కట్రం స్వామి దొర, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు నార్లపాటి శ్రీనివాసరావు, దమ్మపేట మండలం కో కన్వీనర్ వలి పాషా గ్రామ ఉప సర్పంచ్ రాయల పుల్లారావు గారు యువకులు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.




## సుగుణ హాస్పిటల్ ఆధ్వర్యంలో మన ఆశ్రమంకు ఉచితంగా బెడ్లు , పరుపులు పంపిణీ

**ఖమ్మం, ఏప్రిల్ 28(మనం న్యూస్):** ఖమ్మం నగరంలో శుక్రవారం సుగుణ హాస్పిటల్ వారి సహకారంతో మన ఆశ్రమం వెల్ఫర్ సొసైటీలో ఉండే పేద వృద్ధులకు ఉచితంగా బెడ్లు , పరుపులు , పిల్లోస్ లను మేనేజ్ మెంట్ ధనల ప్రసాద్ చేతుల మీదుగా ఆశ్రమ నిర్వాలకు అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా ఆశ్రమ నిర్వాహకులు మరియు వృద్ధులు సుగుణ హాస్పిటల్ డ్ఛా టి. సుగుణ కు , మేనేజ్ మెంట్ ధనాల ప్రసాద్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఇలాంటి పలు సేవా కార్యక్రమంలో పాలుపంచుకోవడం ఎంతో సంతోషకరంగా ఉందని సుగుణ హాస్పిటల్ వారు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎస్కే ఆలీ , యశోద , శ్రీను , దయంతి , నవిన్ , శివ , సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు .



## సీసీ రోడ్ల నిర్మాణానికి మేయర్, సుడా ఛైర్మన్ శంకుస్థాపన

**ఖమ్మం, ఏప్రిల్ 28(మనం న్యూస్) :** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని 32,33,35 వ డివిజన్లలో శుక్రవారం సాయంత్రం సుడా నిధులు రూ.60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్లు నిర్మాణ పనులకు నగర మేయర్ పునుకొల్లు నీరజ,సుడా ఛైర్మన్ బచ్చు విజయ్ కుమార్ శంకుస్థాఫన చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొన్వన్ సరస్వతి రవి నాయక్, తోట ఉమారాణి వీరభద్రం,ఎల్లంపల్లి వెంకట్ రావు, సుడా డైరెక్టర్ మందదపు రామ కృష్ణ, నాయకులు బోజెడ్ల రామ్మోహన్,బాలిని శ్రీనివాస్,కేసాగని రవి,గుండెపునేని కమలాకర్,కస్తూరి లక్ష్మీనారాయణ, పులిపాటి సంపత్ కుమార్,నల్లబెల్లి గౌతమ్,వీరభద్రం,ఈశ్వర్,శ్రీను,సతీష్ 32,33,35 డివిజన్ల నాయకులు, కార్యకర్తలు, డివిజన్ మహిళలు, మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు డి.ఈ నవ్య జ్యోతి,ఏ ఈ శోబాన్ బాబు, వర్క్ ఇన్స్పెక్టర్ కొండల్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు పెన్నులు పంపిణీ



**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 28(మనం న్యూస్):** జి ఎస్ ఆర్ ట్రస్ట్ పాల్వంచ యువసేన పిట్టల సంపత్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక గ్రంథాలయంలో కానిస్టేబుల్ రాత పరీక్షకు హాజరువుతున్న నేపథ్యంలో విద్యార్థులకు అల్ ది బెస్ట్ చెప్పి వారికి బోజమం ఏర్పాటు చేశారు. పెన్నులు,పెన్సిల్స్ రైజర్స్,అందించారు అంతేకాకుండా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతిరోజు చల్లని మంచి నీళ్లు పంపిణి చేశారు,ఈ సందర్భంగా జిఎస్ఆర్ ట్రస్ట్ పాల్వంచ యువసేన పిట్టల. సంపత్ కుమార్ మాట్లాడుతూ,జిఎస్ఆర్ ట్రస్ట్ సేవలు ప్రతి సామాన్యులకు అందేలా విద్య,ఆరోగ్యం,ఉజ్వల భవిష్యత్ అనే నినాదంతో ముందుకు సాగుతున్నా మని, యువత విద్య,ఉద్యోగం,సేవ అనే దృష్తదంతో ముందుకు నడవాలని అన్నారు.కాంపిటీటివ్ ఎగ్జామ్స్ కు ప్రిపరేషన్ అయ్యేవారు ప్రతి ఒక్కరు చక్కగా చదువుకుని జాబ్స్ సంపాదించాలని కోరుతున్న అన్నారు.మనం ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదు ఈ సమాజానికి మన వంతుగా ఏం చేశామనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకుని సాటి మనిషికి సహాయం చేసే దిశగా ముందుకు వెళ్లాలని అన్నారు.మంచి సేవ కార్యక్రమాలు చేస్తున్న డాక్టర్ జిఎస్ఆర్ ట్రస్ట్ వారికి విద్యార్థులు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సర్ప అశోక్,కె రమేష్.గ్రంథాలయ అధికారి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వ్యవసాయ చట్టాలపై వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రాలు

## ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ముఖేష్

**ఇల్లందు ఏప్రిల్ 28 (మనం న్యూస్) :** ఇల్లందు సూది మల్ల గ్రామపంచాయతీలో శుక్రవారం ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ముఖేష్ రైతులకు వ్యవసాయ చట్టాలు సంక్షేమ పథకాలపై అవగాహన క్లినిక్ ను లాంచనంగా ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో రైతులకు ఉచిత న్యాయ సహాయాన్ని అందించడమే 'వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రం' ముఖ్య ఉద్దేశం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి చైర్మన్ జె. ముఖేష్ .రైతులకు వ్యవసాయ చట్టాలు,రైతు సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకు వ్యవసాయ న్యాయ సహాయ కేంద్రము( అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్) ను రైతు వేదికలో ఏర్పాటు చేయడం జరుగుతుందని న్యాయమూర్తి తెలిపారు. రైతులకు చట్టబద్ధంగా అందాల్సిన ఫలాలు, రైతు సాధికారతపై అవగాహన కల్పించడమే లక్ష్యంగా ఈ క్లినిక్ లో పనిచేస్తాయని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, భద్రాద్రి కొత్తగూడెం నుండి శిక్షణ పొందిన పారా లీగల్ వాలంటీర్ ఆధ్వర్యంలో ఈ క్లినిక్ పనిచేస్తాయని తెలిపారు. శిక్షణ పొందిన పారా లీగల్ వాలంటరీ రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడం తో పాటుగా రైతు సంక్షేమ పథకాలపై వారికి అవగాహనా కల్పించడం జరుగుతుందని తెలిపారు. విత్తన



చట్టం ప్రకారం ధ్రువీకరించిన కంపెనీ విత్తనాలను, పురుగు మందులను రైతులు కొనుగోలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు భార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏం. సత్య ప్రకాష్ , జిల్లా ఉద్యాన వన శాఖ అధికారి జె. మరియన్న, అగ్రికల్చర్ డెవలప్మెంట్ ఆఫీసర్ పి. వాసవి రాణి , మండల అగ్రికల్చర్ ఆఫీసర్ సతీష్,ఎల్.శ్యాంబాబు , పి.మాధవరావు, డిసిసిబి డైరెక్టర్ జె.కోటేశ్వరరావు, హనుమారావు, బావ్ సింగ్,అశోక్,అన్నపూర్ణ, న్యాయ వాదులు ఎస్. సత్యనారాయణ దొర , ఉమామహేశ్వరరావు, కీర్తి. కార్తీక్ , కే. నారాయణ, పారా లీగల్ వాలంటరీ ఖండేల్వాల్ రైతులు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

## సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను సంఘీభావం

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 28 (మనం న్యూస్) :** జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శుల సమ్మె సమ్మెకు సంఘీభావం తెలియజేసి మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి



కొమ్ము శ్రీను జూనియర్ పంచాయతీడ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నిసార్లు చెప్పిన ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్ల సమ్మె చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఇప్పటికైనా ఈ ప్రభుత్వ స్పందించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులను సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్ర ముత్తె సమస్యలన్నీ పరిష్కారం అయితే అని చెప్పినటువంటి ప్రభుత్వం పంచాయతీ జూనియర్ కార్యదర్శులు గ్రామాలలో వారి సేవలను ఉపయోగించుకుంటూ గ్రామాలు అందంగా తయారు ఘూటానికి కారణం జూనియర్ పంచాయతీ కార్యదర్శులని ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి వారి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న సమ్మెకు సిపిఎం పార్టీ సంఘీభావం తెలియజేస్తుందని ఆయన అన్నారు ఈ యొక్క కార్యక్రమాలు సిపిఎం నాయకులు నాగాటి సురేష్ పాపిట్ల సత్యనారాయణ కొలిచలం స్వామి నెర్సుల వెంకటేశు తుర్క వెంకన్న మద్దినేని వెంకటేశ్వర్లు పోలే బోయిన వెంకటేశ్వర్లు పోలే బోయిన ముత్తయ్య మద్దినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడండి

## బి ఆర్ఎస్ ఆవిర్భావ వేడుకల్లో దమ్మాయి గూడెం సర్పంచ్ఆలస్యం నాగేశ్వరరావు

**తిరుమలాయపాలెం ఏప్రిల్ 28(మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామంలో బి ఆర్ఎస్ ఆవిర్భావ వేడుకలను ఆ గ్రామ సర్పంచ్ ఆలస్య నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ తన ప్రాణాన్ని పణంగా పెట్టి తెలంగాణ ఉద్యమం ద్వారా రాష్ట్రాన్ని సాధించి పెట్టారని అన్నారు. పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి పేదవారి ఇండ్లలో పెద్దదిక్కుగా నిలిచారన్నారు. 8 సంవత్సరాలుగా తాము అధికారంలో ఉండి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని కానీ కొందరు గ్రామస్థాయి ప్రతిపక్ష పార్టీల వ్యక్తులు అధికారంలో లేనివారు తానే అభివృద్ధి చేశానని గొప్పగా ప్రచారం చేయటం సరైనది కాదని బి ఆర్ఎస్ ప్రభుత్వం పై, ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేస్తే సహించేది లేదని ఆయన అన్నారు. కొందరు నాయకులు నాలుగు పెళ్లిళ్లు చేసుకొని వారిని మోసం చేసి రోడ్డున పడేసిన వాళ్ళు బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని, నాయకులని, ఇటు కందాల ఉపేందర్ రెడ్డిని విమర్శించడం అనేది వారిది గురిగింజ మనస్తత్వమని ఇట్టే అర్థమవుతుందని అన్నారు. ఒకరిపై వేలు ఎత్తి చూపితే తమపై ఉన్నది మూడింతలు తప్పని అర్థమవుతుందని అన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీ నాయకులు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని ఆయన హెచ్చరించారు. పేదలకు భూమి అమ్మి



వారికి రిజిస్ట్రేషన్ చేయకుండా రైతుబంధు డబ్బులు తనే తీసుకొని రిజిస్ట్రేషన్ చేయకుండా నాన్సుడు ధోరని వ్యవహరిస్తూ తక్షణమే భూములు కొన్నవారికి రిజిస్ట్రేషన్ చేసి వారికి అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు అప్పటివరకు దమ్మాయిగూడెంలో రాజకీయాలు చేయడం తగదని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దుండేటి శెలమయ్య దుండేటి రాజు పల్లి రాజు పల్లి ఉపేందర్ వేంపల్లి సైదులు వీరెల్లి ఉపేందర్ బోడపట్ల నాగేశ్వరరావు గో కినపల్లి నాగేశ్వరరావు వడ్డే బోయిన కిషోర్ మల్లం సతీష్ పానుగంటి సోమయ్య బోడ పట్ల ఉపేందర్ పల్లి బోజరావ్ పల్లి సురేష్ దా మల్ల సుందర్రావు ఆళ్ల మోహన్ రావు గాదే రవి లింగస్వామి ఎల్లబోయిన మహేష్ సురేష్ సాయిలు శ్రీను తదితరులు పాల్గొన్నారు

# సమ్మర్ డాన్స్ కోచింగ్ ప్రారంభం ప్రారంభం

## సీఐ కరుణాకర్, టిడిపి నేత ముద్రగడ వంశీ చేతుల మీదుగా కరపత్రాలు విడుదల

**ఇల్లందు ఏప్రిల్ 28 (మనం న్యూస్) :** ఇల్లందు పట్టణం స్థానిక పాత బస్టాండ్ సెంటర్ లో గల బ్లూ మూన్స్ డాన్స్ స్టూడియో లో సమ్మర్ క్యాంపులు స్థానిక సీఐ కరుణాకర్ తెలుగుదేశం పార్టీ ఇల్లందు నేత ముద్రగడ వంశీయులు లాంఛనంగా ప్రారంభించారు అనంతరం



సమ్మర్ క్యాంప్ కోసం ఏర్పాటు చేసిన పాంప్లెట్స్ ను విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్లూ మూన్ అకాడమీ ఆధ్వర్యంలో సుమ్మర్ కాంప్ డాన్స్ కొంచింగ్ పంప్లెట్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సమ్మర్ క్యాంప్ ముఖ్య ఉద్దేశం ఎండవేడికి పిల్లలు తట్టుకోకపోవడం ఒక కారణం అయితే మరికొందరు వాగులు వెంబటి చెరువుల వెంబటి తిరుగుతూ నీళ్లలో దిగేటప్పుడు మెలకువలు తెలవక ప్రాణాలు కోల్పోతున్నారు దీన్ని దృష్టిలో పెట్టుకొని పిల్లలందరినీ ఒకే దగ్గర డాన్స్ ప్రోగ్రాం లో శిక్షణ ఇస్తూ భవిష్యత్తులో వారిని కళాకారులుగా తీర్చిదిద్దడానికి సరైన సమయమని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మీడియా మిత్రులు పాల్గొన్నారు వారికీ వెచేసిన అతిథులు కలపాత్రని అందజేశారు. ఈ కార్యక్రమంలో....బ్లూ మూన్స్ డాన్స్ స్టూడియోడాన్స్ మాస్టర్స్ శ్యామ్ పొదిలఅరుణ్ .పవన్ కళ్యాణ్ .శశి . తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక చట్టాల రక్షణ కోసం మే డే స్ఫూర్తిగా పోరాడుదాం

## గోడ పత్రిక ఆవిష్కరణలో ఐఎఫ్టియు నేత రాంసింగ్

**ఇల్లందు ఏప్రిల్ 28 (మనం న్యూస్) :** ఇల్లందు చల్ల సముద్రం గ్రామపంచాయతీలో శుక్రవారం మే డే సందర్భాన్ని పురస్కరించుకొని ఐ ఎఫ్ టి యు కమిటీ విడుదల చేసిన గోడపత్రికను ఐఎఫ్టియు నాయకులు రాంసింగ్ విడుదల చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రపంచ కార్మికవర్గం అనేక పోరాటాల ద్వారా,త్యాగాల ద్వారా సాధించిన 8గంటల పనిదినాన్నిరక్షించుకునేందుకు,ప్రభుత్వరంగ పరిశ్రమలను కాపాడుకునేందుకు అసంఘటిత రంగంలోపనిచేస్తున్నకార్మికులకు కనీసవేతనం రూ.26 వేలు సాధించేందుకు,నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా 137 వ మేడేని స్ఫూర్తిగా తీసుకొని కార్మికులు పోరాడాలని తెలంగాణ టైల్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ భానోత్ రాంసింగ్ పిలుపునిచ్చారు. వందల సంవత్సరాల క్రితం బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారత కార్మికవర్గం పోరాడి తెచ్చుకున్న చట్టాలను,అనేక పోరాటాలతో త్యాగాలతో 140 ఏళ్ళ క్రితం ఏర్పాటు చేసుకున్న 8గంటల పనిదినాన్ని మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు.కార్మిక వర్గానికి చెందిన 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 8గంటల పనిదినాన్ని 12 గంటలుగా మార్చి కార్మికుల శ్రమ దోపిడికి నాలుగు లేబర్ కోడలు తెచ్చి,ప్రభుత్వ వనరులు



పరిశ్రమలు,సంపదలను కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తున్నాడని అన్నారు.నరేంద్ర మోడీకి బినామీయే అధాని అని విమర్శించారు.దేశంలో కార్మిక రంగంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు చర్యలను ఆర్ఎస్ఎస్, బజరంగ్ ధల్ కంట్రోల్లో నడుస్తున్న మోడీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్మిక వర్గం సాగించిన పోరాటాలు,చేసిన త్యాగాల స్ఫూర్తితో 137 మేడే సందర్భంగాకార్మిక,ప్రజావ్యతిరేక విధానాలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మూతి రాంబాబు, సనపరాంబాబు, బుగ్గరవి, బజారి, రాజమ్మ, రాధమ్మ,శివ,లక్ష్మయ్య,బుచ్చమ్మ,తోలెం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇంటర్నేషనల్ డ్యాన్స్ డే సాంస్కృతిక కార్యక్రమాలు

**పాల్వంచ టౌన్, ఏప్రిల్ 28(మనం న్యూస్):** శుక్రవారం పాల్వంచలోని వాసవి ఫంక్షన్ హాల్ నందు. రాష్ట్ర భాష సాంస్కృతిక వారి సౌజన్యంతో ఇంటర్నేషనల్ డాన్స్ డే సాంస్కృతిక కార్య క్రమాలు బేర శ్రీలక్ష్మి (కోలాటం) ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగాయి ఈ కార్యక్రమంలో చిన్న పిల్లలు



భరతనాట్యం చాలా చక్కగా ప్రదర్శించి అలరించినారు తదుపరి డిసిఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్ మరియుచాంబర్ ఆఫ్ కామర్స్ తరపున కన్వీనర్ చలవాది ప్రకాష్ శివాలయం అధ్యక్షులు మచ్చ శ్రీనివాసరావు మరియు సేవాదళ్ సభ్యులు పెరిక సంఘం నాయకులు ఎర్రం శెట్టి ముత్తయ్య జిమ్ శ్రీనివాస్ లక్ష్మికి సన్మానం చేశారు అనంతరం అద్భుతమైన ప్రదర్శనతో సాంస్కృతి కార్యక్రమాలు చేస్తూ నేర్పిస్తూ అందరి ప్రశంసలు పొంది నేషనల్ వైస్ గా అవార్డులు పొందిన కోలాటం (బేరి) శ్రీలక్ష్మి నీ అందరూ ప్రశంసించారు ఈ సందర్భంగా శ్రీలక్ష్మి,అతిథులు డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్,చాంబర్ ఆఫ్ కామర్స్ కన్వీనర్ చలవాది ప్రకాష్,ఆరెం ప్రశాంత్, జిమ్ శ్రీనివాస్,బ్యాంక్ చారి,ఎర్రంశెట్టి ముత్తయ్య,జర్నలిస్ట్ కొండలరావు,లను శాలువాతో సన్మానం చేశారు,ఈ కార్యక్రమంలో అనేకమంది కోలాటం సభ్యులు సేవాదళ్ సభ్యులు పాల్గొన్నారు

# మనం మహబూబాబాద్

## వినియోగదారులకు న్యాయం జరిగేలా కమిటీ కృషి చేయాలి...



**మహబూబాబాద్ ఏప్రిల్ 28 ( మనం ప్రతినిధి):** వినియోగదారుల హక్కులను కాపాడవలసిన బాధ్యత కమిటీపై ఉందని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. శుక్రవారం ఐ డి ఓ సి లోని సమావేశ మందిరంలో జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వినియోగదారుల ఫోరం సమావేశం అదనపు కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ...వినియోగదారుల హక్కులను కాపాడవలసిన బాధ్యత కమిటీపై ఉందని అన్నారు.సభ్యుల సూచన మేరకు ఐకెపి సెంటర్లలో దళారీ వ్యవస్థకు తావు ఇవ్వకుండా తూనికలు కొలతలపై దృష్టి పెడతామన్నారు. అందుకు పర్యవేక్షణ జరిపి ధ్రువీకరణ పత్రం జారీ చేస్తామన్నారు.మండల స్థాయిలో వినియోగదారుల హక్కులు పై అవగాహన సదస్సులు నిర్వహించేందుకు సహకారమందిస్తామని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు.మున్సిపాలిటీలలో పార్కుల నిర్వహణపై దృష్టి పెడతామని గ్రామీణ ప్రాంతాలలో కల్తీలపై తనిఖీలు చేపడతామని తెలియజేశారు.ఫోరం సభ్యులు కూడా వినియోగదారుల నష్టపోకుండా సహకరించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కమిటీ సమావేశంలో వినియోగ దారుల ఫోరం కమిటీ చైర్మన్ వింజమూరి సుధాకర్, జిల్లా పౌరసరఫరాల అధికారి నర్సింగరావు డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి జిల్లా పౌర సంబంధాల అధికారి శ్రీనివాసరావు కమిటీ సభ్యులు జాన్ తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి సమస్యలు తలెత్తకుండా పనులు పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్



**మహబూబాబాద్ ఏప్రిల్ 28 (మనం ప్రతి నిధి):** మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా పనులు వేగవంతంగా పూర్తి చేసి ప్రణాళిక బద్ధంగా త్రాగు నీరును అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐ డి ఓ సి లోని అదనపు కలెక్టర్ సమావేశ మందిరంలో మహబూబాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధి పనులను వరంగల్ నుండి వచ్చిన పబ్లిక్ హెల్త్ సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి తో కలిసి అదనపు కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా మిషన్ భగీరథ త్రాగునీటి నిర్మాణ పనులు ప్రణాళిక బద్ధంగా చేపట్టి సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.మహబూబాబాద్ మున్సిపల్ పరిధిలోని జోన్ 1, 3 , 5 లలో జరుగుతున్న త్రాగునీటి నిర్మాణ పనులను సమీక్షిస్తూ ట్యాంక్ నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంటింటికి నల్లాలు ఏర్పాటు చేయాలని పనులు సకాలంలో పూర్తి చేసేందుకు కూలీల సంఖ్య పెంచుకోవాలన్నారు.ఏజెన్సీ చేపడుతున్న పనులను అధికారులు పర్యవేక్షిస్తూ రోజువారి పనుల ప్రగతిపై నివేదికలు అందించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో మున్సిపల్ డి ఈ ఉపేందర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు డోర్నకల్ కంచుకోట



**మరిపెడ, ఏప్రిల్ 28 (మనం న్యూస్):** డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కంచుకోట అని, రానున్న ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఓ సైనికుల్లా పనిచేయాలని, డోర్నకల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి/పీసీసీ సభ్యులు డా. జాటో తు రామచంద్రనాయక్ అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని ఖమ్మం వరంగల్ ప్రధాన రహదారి పై బి.ఆర్.ఎస్ నాయకులు చేస్తున్న అవినీతిని నిరసిస్తూ, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు రెడ్యానాయక్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా గెలిచి ఎన్నో పదవులు అనుభవించి, కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇట్టి విషయంపై స్థానిక సీఐకి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, తెల్ల రేషన్ కార్డుదారులకు తొమ్మిది రకాల నిత్యవసరసరుకులు, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, పేదలకు ఆరోగ్యశ్రీ, రైతులకు ఉచిత విద్యుత్, లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువై బాలికలపై అత్యాచారాలు, హత్యలు, ఎక్కువ అయ్యాయని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుగులోతు రవి నాయక్, బట్టు నాయక్, ఐలమల్లు ,తాజుద్దీన్, కె ఉపేందర్ ,వీరభద్రం, నరసింహారెడ్డి ,రఘునందన్ రెడ్డి, పెండ్లి శ్రీనివాస్ రెడ్డి, ఎండి అప్సర్ ,ఏ శ్రీను, బావసింగ్, బోర గంగయ్య ,అజిత్, మహేష్ వినయ్ పాల్గొన్నారు.

## సిపిఆర్‌పైన అవగాహనా సదస్సు



**కొత్తగూడ, ఏప్రిల్ 28 (మనం న్యూస్):** కొత్తగూడ మండల కేంద్రంలోని రైతు వేదికలో గంగారం కొత్తగూడ పోలీసులు డాక్టర్ల ఆధ్వర్యంలోశుక్రవారం రోజున సిపిఆర్ పైన అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ శివ ప్రసాద్ మాట్లాడుతూ ఎవరైనా గుండెపోటు వచ్చి స్పృహ కోల్పోయిన సందర్భంలో సిపిఆర్ చేసి ప్రాణాలు ఎలా కాపాడుకోవాలో ప్రత్యక్షంగా పోలీసులకు మరియు ఆటో డ్రైవర్లకు అలాగే యువకులకు సూచించారు అలాగే కొత్తగూడ పూర్తి ఏజెన్సీ ప్రాంతం కావడం వల్ల పెద్ద ఆసుపత్రికి వెళ్లే లోపు ఈ సిపిఆర్ విధానం ద్వారా ఎదుటివారి ప్రాణాలు ఎలా కాపాడవచ్చునని వివరించారు ఈ కార్యక్రమంలో మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ శివప్రసాద్ గంగారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ప్రత్యూష మరియు కొత్తగూడ ఎస్ ఐ నగేష్ గంగారం ఎస్ ఐ ఉపేందర్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే రెడ్యానాయక్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

**మరిపెడ, ఏప్రిల్ 28 (మనం న్యూస్):** కాంగ్రెస్ టి పి సి సి రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డిపై డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ ఇటీవల ఓ కార్యక్రమంలో చేసిన వ్యాఖ్యలు రేవంత్ రెడ్డి ఆత్మభిమానం దెబ్బతినేల ఉన్నాయని, తీవ్ర ఆసభ్య పదజాలంతో దూషించా రని, ఎమ్మెల్యే రెడ్యా నాయక్ పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ డోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జ్ రామచంద్రనాయక్ మరిపెడ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఆయన వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు తాజుద్దీన్, వివిధ మండలాల అధ్యక్షులు అంబటి వీరభద్రం, బత్తుల శ్రీనివాస్ యాదవ్, కొండపల్లి కరుణాకర్ రెడ్డి, జిలకల రమేష్, గుగులోత్ బట్టు నాయక్, మరిపెడ మండల నాయకులు గంగయ్యా, గుగులోత్ రవి నాయక్, అప్సర్, అజ్మీర శ్రీను, శరత్ , భూక్య కృష్ణ , నరసింహారెడ్డి, నరేష్, అనిల్, రఘునందన్ రెడ్డి, గౌతమ్, ఐలమల్లు , రాంబాబు, రెడ్డి, తదితరులు ఉన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**మరిపెడ ఏప్రిల్ 28(మనం న్యూస్):** నేడు మరిపెడ మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మధ్యాహ్నం 1.30 గంటకు ఎంపీపీ గుగులోతు అరుణ ,రాంబాబు, అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ,డిపిఓ/మరిపెడ ఎంపీడీవో జు. ధన్సింగ్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సమావేశానికి డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ ముఖ్యఅతిథిగా! హాజరవుతున్నందున మండలంలోని గౌరవ సర్పంచులు ,ఎంపీటీసీలు, అధికారులు, తమ 3 నెలల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరుకావాలని కోరారు.



## మోగిన జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె సైరన్

**గార్ల ఏప్రిల్ 28( మనం న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యలను పరిష్కరించి రెగ్యులర్ చేయాలని సమ్మె సైరన్ మోగించారు. శుక్రవారంనాడు స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రాష్ట్ర జెపిఎస్ సంఘం పిలుపులో భాగంగా మండలంలోని 19 గ్రామ పంచాయతీల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నిరవధిక సమ్మెను ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల జెపిఎస్ సంఘం అధ్యక్షులు కిషన్ నాయక్ మాట్లాడుతూ జెపిఎస్, ఒపిఎస్ లను ప్రభుత్వం తక్షణమే రెగ్యులర్ చేసి సీనియర్ అసిస్టెంట్ పేస్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు.గడిచిన నాలుగు సంవత్సరాల కాలాన్ని ప్రోబెషనరి పిరియడ్ కింద కలిపి మహిళా ఉద్యోగులకు 6 నెలల మెటర్నటి సెలవులు అమలు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జెపిఎస్ మండల అధ్యక్షులు కిషన్ నాయక్, జనరల్ సెక్రెటరీ రామ కృష్ణ, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, వైస్ ప్రెసిడెంట్ రమేష్, సరిత,లలిత, సరస్వతి, అభిలాష్, రాజేందర్,మహేష్,కిషోర్,కుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వివోఏలకు కనీస వేతనం రూ.26000 ఇవ్వాలి

## తహశీల్దార్ కార్యాలయం ముందు ఆకులు తిని నిరసన తెలిపిన వివఏ లు

**పాల్వంచ టౌన్:ఏప్రిల్ 28(మనం న్యూస్):** సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ రవి కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ఐకెపి వివో ఏ జోగుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త సమ్మె జరుగుతా ఉందని ఈ సమ్మె చేయడానికి ప్రభుత్వమే కారణమని అన్నారు. సమస్యలు పరిష్కరించాలని ఇప్పటికే అధికారులకు ప్రభుత్వానికి ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ టోకెన్ సమ్మెలో చేసినప్పటికీ ఏమాత్రం స్పందించకపోవడంతోటి ఈరోజు నుంచి సమ్మెలోకి వెళ్లడం జరుగుతా ఉందని ఇందుకు కారణం ప్రభుత్వమేనని అన్నారు. ఈ ప్రభుత్వం వివో ఏ లకు ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా పని భారం విపరీతంగా పెంచిందని ఆన్లైన్లో రిపోర్టులు ఆఫ్ లైన్ మీటింగ్ ప్రభుత్వ సర్వేలు అనేక పనులు చేస్తూ ప్రజలకు బ్యాంకులకు మధ్య వారధిగా ఉంటూ కోట్ల రూపాయలు ప్రజలకు బ్యాంకుల నుండి ఇప్పిస్తూ తిరిగిరికవరీ చేస్తున్నప్పటికీ ప్రభుత్వం గుర్తించట్లేదని ఇంత కష్టపడి పని చేస్తున్న మాకు జీతాలు పెంచడానికి ఈ ప్రభుత్వానికి చేతులు రావట్లేదని ఈరోజు ఐకెపి వివోఏలు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థను సెర్ప్ ను గుర్తింపు వచ్చేలాగా ముందంజలో ఉంచింది వివోఏ లే అని అన్నారు.ఇంతా కష్టపడి పని చేస్తున్న వివో ఎలా జీతాలు పెంచకపోవడం దుర్మార్గమని వారన్నారు.వివో ఏలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని వివోఏలను సేర్ప్ ఉద్యోగుల గుర్తించాలని గుర్తింపు కార్డులు ఇవ్వాలని ట్యాబులు ఇవ్వాలని ఆన్లైన్ రిపోర్ట్ లు చేయమని గ్రేడింగ్ పద్ధతిని రద్దు చేయాలని



వివో ఏ జీతాలు వివో ఏ ఎకౌంట్లోనే వేయాలని అభయ హస్తం డబ్బులు పొదుపు సంఘాలకు ఇవ్వాలని అర్హులైన వివోఏలను సీసీలుగా ప్రమోషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వివోఏల సమ్మెకు వారి సంపూర్ణ మద్దతుని తెలియజేశారు వివో ఏ ల సమస్యలను వారి న్యాయమైన డిమాండ్స్ ను ప్రభుత్వానికి చేరాలని సెర్ప్ అధికారులకు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు వివో ఏ లకు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు మధుసూదన రెడ్డి జిల్లా నాయకులు వేల్పుల రమేష్, ఏపీవో రంగా,తమ మద్దతుని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు పాల్వంచ పట్టణ కన్వీనర్ కే సత్య వివో ఏల సంఘం అధ్యక్ష కార్యదర్శులు వి అనురాధ కార్యదర్శి ఎన్ రమేష్ రమాదేవి ఉమా కృష్ణవేణి సుజాత జయ కల్పన మహేశ్వరి రోజా కుమారి తదితరులు పాల్గొన్నారు

# రోడ్లు ఊడుస్తూ నిరసన తెలిపిన వివోఏలు

**గార్ల ఏప్రిల్ 28 (మనం న్యూస్ ):** ఇందిరా క్రాంతి పథకం స్వయం సహాయక పొదుపు సంఘాలలో విధులు నిర్వహిస్తున్న వివో ఏలు తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ సిఐటియు మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం వినూత్న తరహాలో గార్ల పట్టణ పురవీధుల రోడ్లను ఊడుస్తూ తమ నీరసనను వ్యక్తం చేశారు. అనంతరం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ఐకెపి ఉద్యోగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శోభారాణి మాట్లాడుతూ చాలీచాలని వేతనాలతో స్వయం సహాయక సంఘాల అభివృద్ధికి ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో తీసుకెళ్లడంలో తమ వంతు పాత్ర పోషిస్తున్న వివోఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.12 రోజుల నుండి ఎర్రటి ఎండను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వం తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలనే దిశగా వివో ఏలు వినూత్న తరహాలో చీపుర్లు పట్టి రోడ్లను ఊడ్చి తమ నిరసనను తెలియజేయడం జరిగిందని ఇప్పటికైనా ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి ఐడి కార్డులు



మంజూరు చేసి కనీస వేతనం 26 వేల రూపాయలతో పాటుగా 10 లక్షలరూపాయల సాధారణ భీమా ఆరోగ్య భీమాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐకెపి ఉద్యోగుల సంఘం గార్ల మండల అధ్యక్ష కార్యదర్శులు బాల ఉమా అనిత మనోహర్ వివో ఏ లు అరుణ వీరలక్ష్మి సరిత లతా కల్పన మాంగ్య విజయకుమార్ సురేష్ వెంకటేష్ సైదులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే...

## టీపీసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు

**పాల్వంచ రూరల్, ఏప్రిల్28(మనంన్యూస్):** పాల్వంచ మండల రిధిలోని కారేగట్టు గ్రామంలో పాల్వంచ మండల అధ్యక్షులు గద్దల రమేష్ సర్పంచ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో మాటలు ఆకాశానందుతున్నాయి అభివృద్ధి నేల రాలుతుంది తప్ప ఎక్కడ కూడా గ్రామాల్లో అభివృద్ధి చెందిన దాకా లేవని అని అన్నారు గ్రామాల్లో ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందని అన్నారు.సరైన రోడ్లు నీళ్ల లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని చెప్పినా గాని ఈ ప్రభుత్వానికి నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని అన్నారు తెలంగాణ రాష్ట్రం వస్తే అభివృద్ధి చెందుతుందని కేసీఆర్ చెప్పి అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు గడుస్తున్నా గాని 30 ఏళ్లు అభివృద్ధికి వెనక్కి వెళ్లిందే తప్ప అభివృద్ధి చెందిన దాఖలు లేవని అన్నారు. ప్రజలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిరుద్యోగ భృతి పోడు భూములకు పట్టాలు రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పిన కేసీఆర్ మాటలకి తప్ప చేతల్లో చేసింది ఏమీ లేదని ఎద్దేవా



చేశారు రాష్ట్రం బాగుపడాలంటే ఇప్పుడున్న పరిస్థితులలో అది ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని అన్నారు ఈ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులకు రెండు లక్షలు రుణమాఫీ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తదని చెప్పారు ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు బాలశౌరి పాల్వంచ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సర్పంచ్ గద్దల రమేష్ అల్లడి నరసింహారావు గౌస్ పాషా కోటేశ్వరరావు పట్టణ నాయకులు కాపా శ్రీను పట్టణ యూత్ అధ్యక్షులు హెచ్ మధు మండల యూత్ అధ్యక్షులు గిరి ప్రసాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులు పనిశ్వర్ ఉస్మాన్ వెంకట్ పవన్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలి

**మరిపెడ ఏప్రిల్ 28( మనం న్యూస్):** జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ప్రొహిబిషన్ పీరియడ్ పూర్తి చేసినందున గ్రేడ్ 4 కార్యదర్శులుగా గుర్తించి సీనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంగం మండల అధ్యక్షులు దొంతు లెనిన్ ప్రభుత్వాన్ని కోరారు .శుక్రవారం మున్సిపాలిటీ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణంలో మండల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జీలతో నిరవధిక సమ్మెకు దిగారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు! జూనియర్ పంచాయతీ కార్యదర్శులు విధినిర్వహణలో మరణించిన కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకాలు చేపట్టాలన్నారు .అర్హత ఉన్న వారికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని కోరారు. చాలీచాలని వేతనాలతో అప్పుల ఊబిలో చిక్కుకొని అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రామోజీ ,నరేష్, ఉమేష్, అశోక్, వెంకన్న, సోమేశ్వరి, సుమ ,లావణ్య ,నజియా, సరిత, మౌనిక ,తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం మత్స్య పారిశ్రామిక శాఖ అధికారి పై అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు

**ఖమ్మం, ఏప్రిల్ 28(మనం బ్యూరో) :** ఖమ్మం కలెక్టర్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ మధుసూదన చారికి కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామ మత్స్య కార్మిక పారిశ్రామిక సంఘం లో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు జిల్లా మత్స్య పారిశ్రామిక శాఖ



అధికారి ఆంజనేయస్వామి తీరుపై ఫిర్యాదు చేశారు . 2018లో సభ్యత్వం కొరకు దరఖాస్తు చేసుకున్న 49 మంది అభ్యర్థులను గత నెల 28వ తారీకు మరియు ఈరోజు కూడా స్కిల్ టెస్ట్ కొరకు రమ్మని ఆర్డర్ ఇచ్చి తాను రాకుండా రాజకీయ నాయకుల ఒత్తిడి ఉందంటూ కుంటి సాకులు చెబుతున్న అధికారిపై తక్షణం చర్యలు తీసుకొని దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని అధికారలను కోరడం జరిగిందని తెలిపారు . ఈ కార్యక్రమంలో లింగనబోయిన పుల్లారావు , కోలా సత్యం , తిప్పారెడ్డి రామనరసింహారావు , లింగనబోయిన నాగేశ్వరరావు , తిప్పారెడ్డి నరసింహారావు , లింగనబోయిన నరసింహారావు , తిప్పారెడ్డి రాంబాబు , అర్జునరావు , జగ్గయ్య , బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# కొరిపల్లి శ్రీనివాస్ మాదిగను సత్కరించిన మాజీ మంత్రి తుమ్మల

**ఖమ్మం, ఏప్రిల్ 28(మనం న్యూస్) :** దమ్మపేట మండలం గండుగులపల్లి గ్రామం మాజీ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు నివాసంలో దళిత రత్న అవార్డు గ్రహీత కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ మర్యాద పూర్వకంగా కలిశారు . ఈ



సందర్భంగా మాజీ మంత్రివర్యులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొరిపల్లి శ్రీనివాస్ చేసిన సేవలను గుర్తించి దళిత రత్న ఇవ్వటం అభినందనీయమని వారు ఎన్నో అవార్డులు అందుకోవాలని ఆకాంక్షిస్తూ శాలువా తో సత్కరించారు . ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా నాయకులు కపుడి వీరస్వామి మాదిగ , జంగం వెంకయ్య మాదిగ , బంక వెంకన్న మాదిగ , జరిగిపోతుల నరేష్ మాదిగ , దొంగల సతీష్ మాదిగ , కొండపల్లి మధు మాదిగ తదితరులు పాల్గొన్నారు .

# రైల్వే స్టేషన్ వద్ద నాగుపాము హల్ చల్

**మధిర, ఏప్రిల్ 28(మనం న్యూస్):** రైల్వే స్టేషన్ రెండవ ప్లాట్ ఫామ్ సమీపంలో శుక్రవారం ఒక నాగు పాము ఒక ఇంటిలోనికి ప్రవేశించగా.. స్థానికుల సమాచారంతో ఆర్కే ఫౌండేషన్ రెస్క్యూ టీం దోర్నాల రామకృష్ణ, జ్యోతి ఆర్కే , వెంకట్ పామును పట్టుకున్నారు. అనంతరం పామును శివారు ప్రాంత అడవిలో వదిలేశారు.

